ANDHRA JYOTI, VIJAYAWADA Regd No. N 543

ఉదయం

TELEPHONE 4343

# ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 9 సంచిక 162 విజయవాడ, డిసెంబర్ 14, 1968 శనివారం 6 పేజీలు 12 పైసలు

చందా రేట్లు

| | పేజెంట్ ద్వారా ఉపై | పోస్టు ద్వారా ఉపై |
|---|---|---|
| ఒక మాసానికి | 3 75 | 5 00 |
| మూడు మాసాలకు | 11 25 | 15-00 |
| ఆరు మాసాలకు | 22 50 | 30 00 |
| సంవత్సరానికి | 45 00 | 60-00 |

సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో బా నెం 334 విజయవాడ-2

## వృద్ధుని విద్యాతృష్ణ

బర్మింగ్‌హాం డిసెంబర్ 13— శ్రీ ఆర్ ఆర్ బ్రైవెట్ అనే వ్యక్తి బర్మింగ్‌హాం యూనివర్శిటీలో డిగ్రీ సంపాదించాలని 1903 లో ప్రయత్నించి, ధనాభావం కారణంగా ఆ ప్రయత్నాన్ని విరమించి, తరువాత స్కూలు మాస్టరుగా కాలం గడిపారు 80 సంవత్సరాల వయస్సులో మొన్న ఆ యూనివర్శిటీ నుంచి ఆయన ఎమ్ ఏ డిగ్రీ సంపాదించారు

# నీఫా గిరిజనులపై చైనా దుష్టయత్నాల ప్రతిఘటనకు చర్యలు

## లోకసభలో హోంమంత్రి శ్రీ చావన్ ప్రకటన

### సరిహద్దు ప్రాంతానికి, దేశంలోని ఇతర భాగాలకు మధ్య సాంస్కృతిక సమైక్య సాధనకు కృషి చేస్తున్నట్టు వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 13—

నీఫాలోని గిరిజనులకు, తమకు జాతి విషయకమైన సంబంధం వున్నదనే నెపంపై, వారిని చేరదీసి, భారత విద్వేషాన్ని నూరిపోయడానికి చైనా చేస్తున్న దుష్ట యత్నాలను విచ్ఛిన్నం చేయడానికి తగు చర్యలను తీసికున్నట్టు నేడు లోకసభలో హోంమంత్రి శ్రీ వై. బి చావన్ ప్రకటించారు

శ్రీ చావన్ కొన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతూ, నీఫా ప్రజలకు, దేశంలోని ఇతర ప్రాంతాలవారికి మధ్య భావసమైక్యాన్ని సాధించడానికి సమస్త చర్యలను తీసికొనగలమని హామీ విచ్చారు.

శ్రీ ఎస్. సి. గోయల్, శ్రీ స్వెల్ అడిగిన ప్రశ్నకు హోం మంత్రి బదులు చెబుతూ, సైనిక శిక్షణ కోసం ఇటీవల గిరిజనులెవరు చైనాకు వలాయితులు కాలేదన్నారు.

సరిహద్దులో సతతం జాగరూకులై వుండడానికి తగు కట్టుదిట్టాలు జరిగాయని, గిరిజనులు విద్రోహచింతనతో సరిహద్దును దాటి వెళ్ళడాన్ని నివారించడానికి తగు చర్యలను తీసికున్నామని శ్రీ చావన్ ప్రకటించారు.

నీఫాకు దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి ప్రజల రాకపోకలకు అనుమతిందక పోవడానికి కారణ మేమిటని శ్రీ హేమ్ బారువా ప్రశ్నించారు.

శ్రీ చావన్ దానికి బదులుచెబుతూ, నీఫా విషయంలోనే కాక, ఇతర సరిహద్దు ప్రాంతాల విషయంలో కూడా కొన్ని నిర్బంధాలు అమలులో వున్నాయనిచెప్పారు.

నీఫా ప్రాంతంలోని చిట్టచివరి గ్రామానికి కూడా మన పరిపాలనా వ్యవస్థను విస్తరింపచేయడం ఈ సరిహద్దు పరిరక్షణకు ప్రభుత్వం తీసికొన్న అత్యంత ముఖ్యమైన చర్య అని ఆయన వివరించారు.

గిరిజనులను, దేశంలోని ఇతర ప్రాంతాల ప్రజలను సాంస్కృతికంగా సన్నిహితులను కావించడానికి ప్రయత్నాలు జరుగుతున్నవని, ఈ విషయంలో శ్రీ రామకృష్ణ మిషన్‌వంటి సంస్థలు, సర్వోదయ కార్యకర్తలు తగు కృషి చేస్తున్నారని, ఫలితాలు "చాలా ప్రోత్సాహకరంగా" వున్నాయని హోం మంత్రి తెలిపారు.

## విమాన ప్రమాదంలో 51 మంది దుర్మరణం

న్యూయార్క్, డిసెంబర్ 13—51 మంది ప్రయాణీకులతో వెడుతున్న పాన్ అమెరికన్ బోయింగ్ విమానం వెనిజులా కోస్తాకు సుమారు 12 మైళ్ళలో కూలిపోయింది, దుర్గతికి లోనైన ఈ విమానం శిథిలాలు కనిపించినట్టు పాన్ అమెరికన్ సంస్థ ప్రతినిధి నేడు చెప్పారు.

న్యూయార్క్ నుంచి బయలుదేరి కారకాస్‌వెడుతూ గమ్యాన్ని చేరేముందు ఈ విమానం ప్రమాదానికి లోనైనదని ఆయన చెప్పారు.

## భాషా ప్రాతిపదికపై రాష్ట్రాల ఏర్పాటు

### లోకసభలో హోం శాఖ స్టేట్ మంత్రి సమర్థన

న్యూఢిల్లీ, డిసెంబర్ 13—భాషా ప్రాతిపదికపై రాష్ట్రాలను ఏర్పాటు చేయాలన్న నిర్ణయం సరియైనదని ప్రభుత్వం భావిస్తున్నదని హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ వి. సి. శుక్లా శుక్లా నేడు లోకసభలో లిఖిత పూర్వకంగా ఇచ్చిన సమాధానంలో తెలియజేశారు.

## ఈ ఏడాది నవంబరు 12 వరకు విధించిన మరణ శిక్షలు రద్దు

### కేంద్ర హోంమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 13— ఈ సంవత్సరం నవంబరు 12 వరకు మరణశిక్షలు విధించబడిన నేరస్తులకు వాటిని రద్దుచేయడానికి ప్రభుత్వం నిశ్చయించిందని కేంద్ర హోం వ్యవహారాల మంత్రి శ్రీ వి. సి. శుక్లా శ్రీ సీతారామ్ కేసరి వేసిన ప్రశ్నకు ఇచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో పేర్కొన్నారు.

మరణ శిక్షల రద్దు విషయంపై న్యాయ సంఘం పరిశీలిస్తున్నట్టు ఆయన చెప్పారు.

## వచ్చే ఎన్నికలలో గోవా కాంగ్రెస్ పోటీ

### శ్రీ పురుషోత్తం కాకోడ్కర్ వెల్లడి

బొంబాయి, డిసెంబర్ 13— గోవా కేంద్ర పాలిత ప్రాంతంలో 1972లో జరిగే ఎన్నికలలో గోవా కాంగ్రెస్ పోటీ చేయగలదని గోవా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పురుషోత్తం కాకోడ్కర్ వెల్లడించారు.

1972 ఎన్నికలలో కాంగ్రెస్‌కు బలాన్ని పెంపొందించడానికి, కాంగ్రెస్ నాయకులను గోవా ప్రజలు చూడడానికి వీలుగా ఇటీవల ఎ, బి, సి, డి సమావేశాలు ఏర్పాటుచేయబడినట్టు ఆయన చెప్పారు.

ప్రభుత్వపార్టీ అయిన మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీని కాంగ్రెసులోవిలీనంచేసే విషయం గురించి ప్రశ్నించగా ఆ పార్టీకి కాంగ్రెసు ద్వారాలు ఎప్పుడూ తెరచివుంటాయని, అయితే దయానంద బాంద్కర్ ఆయన అనుచరులు తగినవిధంగా ముందుకు రావడంలేదని శ్రీ కాకోడ్కర్ చెప్పారు.

## ఫరక్కా ప్రాజెక్టు

### ఇండో-పాక్ నిపుణుల బృందాల మధ్య చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబరు 13— ఫరక్కా ప్రాజెక్టు విషయంపై ఇండియా-పాకిస్తాన్ సాంకేతిక నిపుణుల ప్రతినిధి వర్గాలు నిన్న యిక్కడ మూడు గంటలపాటు చర్చలు జరిపాయి.

ఉభయ పక్షాలు సమర్పించిన సమాచారాన్ని సమావేశంలో పరిశీలించినట్టు తెలుస్తున్నది.

## లోకంతీరు



బలప్రయోగం ద్వారా ఏ సమస్యా పరిష్కారం కాదని ప్రధాని ఇందిరాగాంధీ చెప్పారు చూస్కో!

## లోకసభలో 40 నిమిషాల సేపు తీవ్ర గందరగోళం

### రాజ్యాంగసవరణ బిల్లుపై చీఫ్‌జస్టిస్ చేసినట్టు చెప్పబడే వ్యాఖ్యలపట్ల సభ్యుల ఆవేశాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 13—

ఒక రాజ్యాంగ సవరణబిల్లు పట్ల చీఫ్ జస్టిస్ శ్రీ ఎం హిదయతుల్లా చేసినట్టు చెప్పబడుతున్న వ్యాఖ్యల విషయమై నేటి మధ్యాహ్నం లోకసభలో సభ్యులు తమ కోపోద్రేకాలను వ్యక్తం చేయడంతో 40 నిమిషాలపాటు సభలో తీవ్ర గందరగోళ పరిస్థితి ఏర్పడింది.

సభ్యులను శాంతపరచడానికి డిప్యూటీ స్పీకర్ శ్రీ ఆర్. కె ఖాదిల్కర్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పదేపదే విజ్ఞప్తి చేసినప్పటికి ఫలితం లేకపోయింది.

లోకసభ పరిశీలనలో వున్న ఒక బిల్లుపై చీఫ్ జస్టిస్ వ్యాఖ్య చేయడంలో గౌరవౌచిత్యాన్ని సభ్యులు ప్రశ్నించారు. వీరిలో ప్రతిపక్ష సభ్యులు ఎక్కువగా వున్నారు.

ప్రాథమిక స్వత్వాలకు సంబంధించిన అధ్యాయాన్ని సవరించడానికి పార్లమెంటుకుగల హక్కును పునరుద్ధరించడానికి, రాజ్యాంగంలోని 368 వ ఆర్టికల్‌ను సవరించడానికి ఉద్దేశించిన ఈ బిల్లును పి.ఎస్.పి. సభ్యుడు శ్రీ నాథ్‌పాయ్ ప్రతిపాదించగా పార్లమెంటు జాయింట్ కమిటీకి అప్పగించడం జరిగింది.

చీఫ్ జస్టిస్ శ్రీ హిదయతుల్లా ఆ వ్యాఖ్యలను వ్యక్తిగతంగా చేసినట్టు కొందరు సభ్యులు వాదించగా, తక్కినవారు వేరే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

ప్రతిపక్షాలవైపున తీవ్ర గందరగోళ పరిస్థితి ఏర్పడినట్టు ఒకానొకదశలో డిప్యూటీ స్పీకర్ వ్యాఖ్యానించవలసి వచ్చింది. తరువాత మరికొంతసేపటికి సభ్యులు కోపావేశాలు తీవ్రస్థాయిని తగ్గుకొనడంతో, ఎదినిమిషాలసేపు జరిగిన వాగ్వివాదాలను గురించి రికార్డు చేయడం జరగదని ఆయన ప్రకటించవలసి వచ్చింది.

వివాదాస్పదమైన ఈ బిల్లుపై చర్చ తిరిగి ప్రారంభమైనప్పుడు, సభాధ్యక్షుని అనుమతితో ఈ అంశాన్ని పాయింట్ ఆఫ్ ఆర్డర్ ద్వారా శ్రీ ఎస్. ఎన్. ద్వివేదీ (పి. ఎస్. పి.) లేవనెత్తారు.

గత మంగళవారంనాడు ఇక్కడ జరిగిన ఒక ఉత్సవంలో ఆ బిల్లును గురించి చీఫ్ జస్టిస్ ప్రస్తావించడం అనౌచిత్యమని అది చాలా "అసాధారణమైన" విషయమని శ్రీ ద్వివేదీ పేర్కొన్నారు.

ఈ బిల్లుపట్ల సభలో అనుకూల, ప్రతికూల అభిప్రాయాలను వ్యక్తం చేయడం జరిగింది. ఈ సమస్యను సుప్రీంకోర్టుకు నివేదించాలని కూడా ఒకానొక దశలో కొందరు సూచించడం జరిగింది. న్యాయయంత్రాంగంలో పార్లమెంటుకు అత్యధిక గౌరవ ప్రపత్తులున్నవని, కోర్టు వివారణలో వున్న అంశాలను కూడా పరిశీలించరాదనే విధంగా సభా నిబంధనలను రూపొందించడం జరిగిందని శ్రీ ద్వివేదీ ఉద్ఘాటించారు.

### ఆచార్యరంగా సూచన

శ్రీ ద్వివేది ప్రసంగానికి ఆచార్యరంగా (స్వతంత్ర) అంతరాయం కలిగించారు;

తన అంతరాయం కలిగిస్తున్నట్టు భావించే పక్షంలో, శ్రీ ద్వివేదిని ప్రసంగించడానికి ఎందుకు అనుమతించారని శ్రీ రంగా సభాధ్యక్షుని ప్రశ్నించారు.

చీఫ్ జస్టిస్ "చేసినట్టు చెప్పబడుతున్న వ్యాఖ్యల విషయంలో అంతగా పరిగణనలోనికి తీసుకొనడం సముచితకాదని ఆయన అన్నారు. శ్రీ ద్వివేది తమ ప్రసంగాన్ని కొనసాగించడానికి అనుమతిస్తే సభలో ఆ అంశంపై చర్చ జరగాలని శ్రీ రంగా పట్టుబట్టారు.

## ఢాకా నగరంలో సైనికదళాల కవాతు

### అయూబ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏడు పార్టీల ఆధ్వర్యాన సమ్మె ప్రారంభం

ఢాకా, డిసెంబర్ 13—

అయూబ్‌ఖాన్‌కు వ్యతిరేకంగా ఏడు రాజకీయ పార్టీలు సమ్మె ప్రారంభించిన సందర్భంగా పట్టణంలో కీలకస్థానాలలో సాయుధదళాలు అప్రమత్తతతో కవాతు కాస్తున్నవి.

పికెట్లు ఒక పోలీసువ్యానును, రెండు కార్లను తగులబెట్టినట్టు తొలి వార్తలు తెలియచేస్తున్నవి.

ఇక్కడికి 12 మైళ్ళ దూరంలోని నారాయణ్‌గంజ్ జరుపనార పారిశ్రామిక కేంద్రములో అల్లర్లు చెలరేగినట్లు అనధికార వార్తలు వెల్లడిస్తున్నాయి.

తూర్పు పాకిస్తాన్‌లో వారం రోజుల పర్యటన సందర్భంగా ఢాకాలోవున్న ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్, ప్రదర్శనలు తమ ప్రభుత్వాన్ని కదలించజాలవని పేర్కొన్నారు.

ప్రెసిడెంట్ అయూబ్ పదిసంవత్సరాల పాలనలోని దమన నీతిని విమర్శిస్తూ ఇవ్వబడిన పిలుపు ననుసరించి నగరంలోని దుకాణాలన్ని మూసివేశారు. బస్సులు ఏవీ నడవడం లేదు.

సమ్మె దాడులు దౌర్జన్య చర్యలకు దిగుతారన్న భయంతో సైనిక దళాలను వీధులలో కాపలా పెట్టారు.

అల్లరులను అణచివేయడానికి అవసరమైన చర్యలన్నింటిని గైకొనాలని ప్రెసిడెంట్ అయూబ్ ఆదేశాలిచ్చినట్టు ప్రభుత్వ వసార సంస్థ పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

ప్రస్తుత సమ్మెపై చర్చ జరగాలని కోరుతున్న తీర్మానాన్ని ప్రభుత్వం నిరాకరించినందుకు నేషనల్ అసెంబ్లీలోని ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు.

దేశంలోని సగం జనాభాగల తూర్పు పాకిస్తాన్‌కు దూరంగావున్న పశ్చిమ పాకిస్తాన్ కంటె ఆర్థిక రంగంలో వ్యత్యాసం చూపుతున్నారని తూర్పు పాకిస్తాన్ అంతటా తీవ్ర అసంతృప్తి నిండివున్నది.

## డాక్టర్ల ప్రయివేటు ప్రాక్టీసుపై నిషేధం

### ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు సవ్యమేనని రాష్ట్ర హైకోర్టు తీర్పు

('ఆంధ్రజ్యోతి' ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 13—

రాష్ట్రంలోని ప్రభుత్వ డాక్టర్ల ప్రయివేట్ ప్రాక్టీసును నిషేధిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు ధృవపరచింది. అయితే నిజాంచే జారీచేయబడిన సంస్థ క్రింద ఆంధ్రప్రదేశ్ అవతరణకు పూర్వం నియమితులైన వారికి ఈ ఉత్తర్వు వర్తించబోదు,

ఇన్సూరెన్సు విధానానికి సంబంధించి తీసుకొనకుండా ప్రభుత్వ డాక్టర్లు తమ మెడికల్ సర్టిఫికెట్లు జారీ చేయడానికి బంధువులకు, ఇతర వ్యక్తులకు చికిత్స డాక్టర్లు వసూలుచేసే ఫీజులో 75 శాతం చేయడాన్ని ఈ ప్రభుత్వం ఉత్తర్వు నిరోధించబోదని కూడా కోర్టు ప్రకటించింది.

ప్రభుత్వానికి చెందాలని సూచించే క్లాజు చెల్లనేరదని కోర్టు తీర్పునిచ్చింది.

మానవతా కారణాలపై, ఎట్టి ప్రతిఫలం

(మిగతా 4 వ పేజీలో)

హెచ్చరిక

ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్య కేంద్రాలలోనికి వస్తున్నాడు!

భయంకర బడాచోర్

వివరాలకు 19 వ తేదీ దిన పత్రికలు చూడండి.




యావత్ భారతదేశం పొగడుచున్న పనామా




ఎంతో నాణ్యమైన సిగరెట్టు! తృప్తికరమైన రుచి సువాసనగల బంగారు రంగు వర్జినియా పొగాకుతో నిండినది యావద్భారత ప్రియమైనదే మీ ప్రియమైనది కాదా?

గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-56.
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ.

**1968 డిసెంబర్ 14 శనివారం**
శ్రీ కీలకనామ సంవత్సర మార్గశిర బహుళ నవమి
నవమి సా॥ 5–33 హస్త : రా॥ 4–22
వర్జ్యం ప॥ 1–03 నుంచి 2–37 వరకు

* * *

**1968 డిసెంబర్ 15 ఆదివారం**
శ్రీ కీలకనామ సంవత్సర మార్గశిర బహుళ దశమి
దశమి సా॥ 4 03 చిత్త : రా॥ 3–10
వర్జ్యం ప॥ 11–58 నుంచి 1–29 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

## ప్రధాని సమాధానం

### నిద్రపోతున్నవారిని లేపవచ్చుగాని, దొంగ నిద్ర పోతున్నవారిని లేపడం సాధ్యమా?

అలాగే ఏ సమస్యనైనా పరిష్కరించుకోవలెనన్న చిత్తశుద్ధి వున్నవారితో వ్యవహరించవచ్చుగాని, ఎప్పుడూ పేచీలతోనే కాలం గడపాలనుకునేవారితో వ్యవహరించడం సాధ్యమా?

ఇండియాతో నిర్యుద్ధ సంధికి రెండు నెలలనాడు ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ చేసిన ప్రతిపాదన చిత్తశుద్ధి పూర్వకమైనదని ఎవ్వరు భావించలేదు

నిజానికి, నిర్యుద్ధసంధిని ప్రతిపాదించింది మొదట ఇండియాయే 1949 లోనే ప్రధాని నెహ్రూ ఈ సూచన చేస్తే, పాక్‌పాలకులు దాన్ని పెడచెవిని పెట్టారు ముందు కాశ్మీర్ సమస్య పరిష్కారమైతేనే నిర్యుద్ధసంధి ప్రసక్తి అని పాకిస్తాన్ అంటే, నిర్యుద్ధ సంధివల్లనే ఏ సమస్యా పరిష్కారానికైనా తగు వాతావరణం ఏర్పడగలదని ఇండియా అంటూ వచ్చింది.

తరువాత తాష్కెంట్‌లో ప్రధాని లాల్ బహదూర్‌శాస్త్రి నిర్యుద్ధ ఒడంబడిక గురించి ప్రస్తావించగా, ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ మౌనముద్ర ధరించడం జరిగింది. ఆ పిమ్మట ప్రధాని ఇందిరా గాంధి స్వాతంత్ర్యదినోత్సవ సందేశంలో ఈ ప్రసక్తి తెచ్చినా, పాకిస్తాన్ మాత్రం పాతపాటనే పాడుతూవచ్చింది.

మొదటి నుంచి నిర్యుద్ధసంధిని వ్యతిరేకిస్తూ వచ్చిన పాకిస్తాన్‌కు ఇటీవల ఎందువల్లనో దానిపై కరుణ కలిగినట్టున్నది. ఇండియాతో ఈ ఒప్పందానికి తాను సిద్ధమేనని గత అక్టోబర్‌లో పాక్ ప్రెసిడెంట్ ప్రకటించారు. ఇండియాతో ఈ ఒప్పందం చేసుకొనడం యిష్టం లేదు కాబట్టి, ఏవో మడతపేచీలు పెడితే, అందుకు ఇండియా అంగీకరించకపోతే, ఆ బాధ్యతను దానిపైనే నెట్టవచ్చునన్న తాపత్రయంతో పాక్ ప్రెసిడెంట్ నిర్యుద్ధ సంధికి కొన్ని షరతులు విధించారు ఇప్పుడు ఉభయదేశాల మధ్య వున్న వివాదాలను, భవిష్యత్తులో ఏర్పడబోయే వివాదాలను పరిష్కరించుకునే విధానంపై ముందుగా ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య ఒప్పందం కుదరాలట. అప్పుడే ఇండియాతో పాకిస్తాన్ నిర్యుద్ధ సంధిని చేసుకొనగలదట. అంటే ఇప్పుడు పాకిస్తాన్ సృష్టించిన కాశ్మీర్, ఫరక్కా- బరాజ్ వంటి వివాదాలు, అద్యతన భావిలో అది కల్పించబోయే కొత్త వివాదాలు దానికి అనుకూలంగా పరిష్కారమైతేనే నిర్యుద్ధసంధిని పాకిస్తాన్ చేసుకుంటుందన్న మాట.

కాగా, ఇలాంటి విపరీతమైన – విచిత్రమైన – షరతులతో ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ చేసిన నిర్యుద్ధసంధి ప్రతిపాదన ఇండియాకు పరిశీలనార్హం కూడా కాదని మొన్న రాజ్యసభలో ప్రధాని ఇందిరా గాంధి స్పష్టం చేయడంలో ఆశ్చర్యమేమున్నది?

నిజానికి దేశాధినేతల మధ్య చిత్తశుద్ధి, శాంతి ప్రియత్వం వుంటే, దేశాల మధ్య సమైక్య సామరస్యాలు వుంటే నిర్యుద్ధ సంధి ఎందుకు? అవి లేనప్పుడు నిర్యుద్ధ సంధి యుద్ధాన్ని ఆపగలదా? హిట్లర్, స్టాలిన్‌ల మధ్య జరిగిన నిర్యుద్ధ సంధి ఆ రెండు దేశాల మధ్య యుద్ధాన్ని నివారించగలిగిందా? పాకిస్తాన్‌కు ఇండియాతో సమాధాన సాధనేచ్ఛ వుంటే, అది తాష్కెంట్ ఒప్పందాన్నే చిత్తశుద్ధితో అమలుజరిపితే సరిపోదా? రష్యా వంటి అగ్రరాజ్యంలో, ఆ రాజ్యాధినేత సమక్షంలో జరిగిన తాష్కెంట్ ఒప్పందాన్నే అది చిత్తుకాగితం కింద జమ కట్టుతున్నప్పుడు నిర్యుద్ధ సంధిని మాత్రం గౌరవించగలదని హామీ ఏమున్నది?

# ఇండో-నేపాల్ స్నేహ సంబంధాలు

## దృఢతరం చేసే కృషి కొనసాగిస్తామని రాజ్యసభలో ప్రధాన మంత్రి హామీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 13—

నేపాల్‌తో స్నేహ సంబంధాలను బలపర్తరం చేయడానికి ప్రభుత్వం తన ప్రయత్నాలను కొనసాగిస్తుందని ప్రధాన మంత్రి శ్రీమతి గాందిరా గాంధి నేడు రాజ్యసభలో హామీ ఇచ్చారు

ఎస్. ఎస్. పి సభ్యుడు శ్రీ రాజ్‌నారాయణ్, మరి ఇద్దరు కలసి తెచ్చిన సావధాన తీర్మానంపై చర్చలో జోక్యం కలిగించుకొని ప్రధాన మంత్రి ఈ విషయంచెప్పారు. నేపాల్‌లో జరుగుతున్న ఇండియా వ్యతిరేక ప్రచారమని చెప్పబడే దానిపై వారు ఆ సావధాన తీర్మానం తెచ్చారు. ఇతరదేశాల విషయంలో మాదిరిగానే, నేపాల్‌లోని పరిణామాలను ప్రభుత్వం జాగ్రత్తగా గమనిస్తున్నదని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. కాని, భారతదేశ ప్రభుత్వం నేపాలలోని ప్రస్తుత ప్రభుత్వంలో వ్యవహరిల్ వలసి ఉంటుందని ఆమె గుర్తు చేశారు.

నేపాల్‌లో ప్రజాస్వామ్యం అణచివేయబడుతున్నదని, హ్యూమనిజం గురించి కొంతమంది సభ్యులు మాట్లాడినప్పుడు, నేపాల్ అంతర్గత వ్యవహారాలను గురించి చర్చించడం సభవారికి తగినదికాదని ప్రధాని హెచ్చరించారు.

నలుగురు నేపాలీయుల అరెస్టునుగురించి చర్చ సందర్భంలో గోరంతలు కొండంతలు చేయడం ప్రభుత్వానికి ఇష్టంలేదని, అది ఇండో-నేపాలీస్ సంబంధాలకు అంత మంచిదికాదని శ్రీమతి ఇందిర చెప్పారు.

సావధాన తీర్మానానికి సమాధానంగా విదేశ వ్యవహారాల శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ సురేంద్రపాల్‌సింగ్ ఒక ప్రకటనచేసిన తరువాత చర్చ ప్రారంభమైంది. నేపాల్‌లో వున్న స్నేహ సంబంధాలకు దెబ్బ తగిలేవిధంగా సభ్యులు ప్రసంగించకూడదని అధ్యక్షులు శ్రీ వి. వి. గిరి హెచ్చరించారు.

శ్రీ రాజ్‌నారాయణ్ ప్రసంగిస్తూ, ప్రభుత్వపు తప్పుడు విదేశాంగ విధానంమూలంగా ఇండియా-నేపాల్ సంబంధాలు క్షీణిస్తున్నాయని చెప్పారు.

అరెస్టు చేసిన నేపాలీయులను తిరిగి పంపదలచుకొన్నప్పుడు, ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించారు ఇండియా వ్యతిరేక ప్రదర్శనను వేడుచేసి చూడకూడదని ఆయన అన్నారు.

చైనా దౌత్యకార్యాలయ కార్యక్రమాలను అనుకూలంగా చూస్తూ, భారతీయ దౌత్య కార్యాలయ కార్యక్రమాలను నేపాలీయులు చిన్నచూపు చూస్తున్నారని కూడా ఆయన చెప్పారు.

ఇండియా-నేపాలీస్ సంబంధాలు నేపాల్‌లోని కొంతమంది చెడగొట్టాలని కోరుతున్నప్పటికీ, చాలా స్నేహపూర్వకంగా ఉన్నాయని శ్రీ సురేంద్రపాల్‌సింగ్ వివరించారు. ఆ ప్రదర్శనలను కొద్దిమంప్రజలు జరిపారని చెప్పారు.

ఇండియా-నేపాల్ సరిహద్దు పూర్తిగా గుర్తించబడిందని, కాని సరిహద్దురాళ్ళు కొట్టుకుపోవడమో, చెడిపోవడమో జరిగిందని మంత్రి తెలియజేశారు. ఇందుమూలంగా పొరపాటున నేపాలీయులుగాని, లేక భారతీయులుగాని సరిహద్దులను దాటడం జరుగుతున్నదని చెప్పారు.

చెడిపోయిన రాళ్ళను తిరిగి పాతేవిషయం చర్చించడానికి ఉభయదేశాల సరిహద్దు అధికారులు సమావేశం జరిగిన మొదటివారంలో జరుగుతుందని ఆయన చెప్పారు.

అరెస్టుచేసిన నేపాలీయులను చట్టం ప్రకారం విడుదల చేస్తున్నాంగాని, ఎటువంటి ఒత్తిడికి లొంగి కాదని కూడా మంత్రి స్పష్టంచేశారు.

ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ బాలకృష్ణ గుప్తా మాట్లాడుతూ, నేపాల్‌లోని హ్యూమనిజం విధానం గురించి, ప్రజాస్వామ్యం గొంతు నొక్కుతున్నారని విమర్శించినప్పుడు కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం చెప్పారు. ఈ దశలో సభలో కొంత గందరగోళం ఏర్పడింది. అప్పుడు అధ్యక్షులు, సభ మర్యాదలను కాపాడడంలో తనకు తోడ్పడాలని విజ్ఞప్తి చేయవలసివచ్చింది.

నేపాలీయులను విడుదల చేయడానికి ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని శ్రీ భూపేష్ గుప్తా బలపర్చారు.

## బ్యాంకి అధికారులకు అగ్రికల్చరల్ ఫైనాన్స్‌లో శిక్షణ

### హైదరాబాద్‌లో ప్రారంభం

హైదరాబాద్, డిసెంబర్ 13— ఇక్కడ రాజేంద్రనగర్‌లో రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం 11 రోజులపాటు అగ్రికల్చరల్ ఫైనాన్స్"లో బ్యాంకి అధికారులకు శిక్షణ ఇస్తుంది.

ఈ శిక్షణ సమాజాభివృద్ధి జాతీయసంస్థ ఆధ్వర్యంలో జరుగుతుంది.

పంజాబ్, పశ్చిమ బెంగాల్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, ఆంధ్ర ప్రదేశ్, మైసూర్, కేరళ నుంచి 30 మంది బ్యాంకి అధికారులు హాజరవుతారు.

వ్యవసాయోత్పత్తులు అమ్మకం మున్నగు విషయాలలోని వివిధాంశాలపై బ్యాంకి అధికారులకు శిక్షణ గరపడం లక్ష్యం.

## ఎలుకలకు ఆహారంగా తిండి గింజలు

### బికనీర్ దేవాలయంలో చర్యపట్ల ప్రధాని నిరసన

న్యూఢిల్లీ, డిసెంబర్ 13— దేశంలో ఆహారధాన్యాలు కొరతగావున్న ఈ తరుణంలో బికనీర్‌లో ఒక దేవాలయంలో ఎలుకలకు రోజుకు 50 కిలోల ఆహారధాన్యాలను ఆహారంగా ఇవ్వడం "దురదృష్టకరం" అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న రాజ్యసభలో విరసించారు.

పిల్లలకు కూడా తగిన ఆహారం లభించని ఈ రోజులలో ఎలుకలకు 50 కిలోగ్రాముల జొన్నలు మేపడం శోచనీయమని ఆమె చెప్పారు.

ఇండియాలోని దేవాలయాలలో ఎలుకలకు ఆహారధాన్యాలు తెలుపుతున్నట్టు జర్మనీ వార్తా పత్రికలు ప్రచురించిన వార్తను శ్రీ అబిద్ అలీ ప్రభుత్వం దృష్టికి తీసుకొనారాగా ఆమె పై విధంగా వ్యాఖ్యానించారు.

# మెడిటరేనియన్‌లోని రష్యన్ నౌకల తిరోగమనం

లండన్, డిసెంబర్ 13—

సోవియెట్ యూనియన్ మెడిటరేనియన్‌లోని తన యుద్ధ నౌకలలో సగం భాగాన్ని రష్యన్ జలాలలోకి విస్మయకరంగా ఉపసంహరించుకొన్నట్టు నిన్న రక్షణ వర్గాలు వెల్లడించాయి.

క్రిందటి సంవత్సరం అరు రోజులపాటు జరిగిన అరబ్-ఇజ్రాయెల్ యుద్ధానంతరం మెడిటరేనియన్‌లో ప్రవేశించిన దాదాపు 50 రష్యన్ యుద్ధ నౌకలలో 35 మాత్రమే మిగిలివున్నాయిని, అందులో సగంవరకు సప్లయి నౌకలు అని ఈ వర్గాలు తెలియజేశాయి.

రష్యన్‌లు మెడిటరేనియన్ నుంచి తమ అధునాతనమైన హెలికాప్టర్ వాహకపు మిసైల్ క్రూయిజర్ "మోస్వా"ను, కొన్ని డిస్ట్రాయిర్లను కూడా వెనుకకు రప్పించినట్టు వారు తెలిపారు.

మిగిలిన నౌకలలో అణుబలాంతర్గాములతోసహా ఇరవై యుద్ధనౌకలు వున్నవని వారు ప్రకటించారు.

మెడిటరేనియన్ నుంచి సోవియెట్ యుద్ధ నౌకలు తిరోగమించడానికి కారణాలు తెలియరాలేదు.

## నల్లసముద్రం నుంచి అమెరికన్ నౌకలు తిరిగి రాక

ఇస్తాంబుల్, డిసెంబర్ 13— సోమవారంనాడు నల్లసముద్రంలో ప్రవేశించిన రెండు అమెరికన్ డిస్ట్రాయర్లు బాస్ఫరస్ జలసంధిగుండా మెడిటరేనియన్‌లోకి తిరిగి వస్తున్నాయి. ఈ రెండు నౌకలు-డయస్, టర్నర్-అనుకున్న ప్రకారం నల్లసముద్ర ప్రాంతంలో నాలుగు రోజులు విన్యాసాలు చేస్తూ గడిపాయి.

## మరాటీ రెజిమెంటుకు నూతన పతాకాలు

### రాష్ట్రపతి బహూకరణ

బెల్గాం, డిసెంబర్ 13— మరాటీలైట్ ఇన్‌ఫెంట్రీ రెజిమెంటుకు మొన్న ఇక్కడ రాష్ట్రపతి డాక్టర్ జాకిర్‌హుస్సేన్ నూతన పతాకాలను బహూకరించారు,

ఆ రెజిమెంటుకు అర్ధ శతదినోత్సవం కూడా మొన్ననే జరిగింది.

ఆ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ, ఆ రెజిమెంటు సభ్యులు ప్రదర్శించిన ధైర్య సాహసాలను, డ్యూటీపట్ల విధేయతను కొనియాడారు. ఏ దుర్రాక్రమణనైనా తిప్పికొట్టడంలో వీరోచితపాత్ర,సంప్రదాయాలకు అనుగుణంగా వ్యవహరిస్తారనడంలో ఎలాంటి సందేహం లేదని చెప్పారు,

## సజీవ దహన యత్నం

### చీరాలలో దారుణం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, డిసెంబర్ 13—ఇక్కడ నిన్న రాత్రి సుమారు 9-30 గంటలకు రిక్షాలో వెడుతున్నఒకవ్యక్తిమీదకెరోసిన్ చల్లి సజీవంగా దహనం చేయవలెనని తలపెట్టిన ప్రయత్నం ఫలితంగా ఆ వ్యక్తి తీవ్రంగా గాయపడడం సుమారు పదివేల రూపాయల ఖరీదుగల వస్త్రాలు తగులబడి నష్టపోవడం జరిగింది.

స్థానిక డైర్క్లీనర్సులో గుమస్తా తిరుపతిపుత్రుడు ఆదిశేషు అనే 26 సంవత్సరాల వయస్సుగల యువకుడు మరునాడు ఉతికి దవలసిన కొన్ని బట్టల మూటలను రిక్షాలో వేసుకుని ఉడ్‌నగర్‌లోవున్న వర్క్‌షాపుకు తీసుకు వెడుతుండగా కొత్తపేట రోడ్డులో చర్చి బంగాలా వద్దకు రాగానే హఠాత్తుగా ఒకరు బండిమీద పెట్రోలు చల్లడం, మరొకరు వెంటనే అగ్గిపుల్లగీసి విసురు అంటించడం జరిగినదట.

రిక్షాలోవున్న వస్త్రాలతోసహా ఆ యువకునికి నిప్పు అంటుకోగా, అతను రిక్షాదూకి కాలేబట్టలతో సమీపానేవున్న వర్క్‌షాపుకు వెళ్ళేలోపలే వళ్ళంతా కాలిపోయినది.

రిక్షా డ్రయివరు భయపడి పరుగెత్తుకు పోయాడట.

మంటలను ఆర్పేలోపలే పెట్రోల్ గ్యాలన్ టిన్ను బంగాలా ఆవరణంలో పారవేసి నిందితులు పరుగుగెత్తుకు పోయారట.

అప్పుడే ఇంటికివెళ్ళిన సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ చుక్కపల్లి వెంకటేశ్వరరావుకు విషయం తెలియగా హుటాహుటిన సంఘటనజరిగినచోటుకు వెళ్ళిపరిస్థితిని విచారించి, స్టేట్‌మెంటును రికార్డు చేసుకొన్నారు.

సర్కిల్ ఇన్‌స్పెక్టరు దర్యాప్తు చేస్తున్నారు.

వళ్ళుకాలిన యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## ప్రత్యర్థివర్గ సభ్యులకు అభ్యర్థిత్వం సమస్య

### ప్రధానితో ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ నాయకుల ఇష్టాగోష్ఠి

న్యూఢిల్లీ, డిసెంబరు 13— ఉత్తర ప్రదేశ్‌లో మధ్యంతర ఎన్నికలలో ప్రత్యర్థి వర్గ సభ్యులకు పార్టీ అభ్యర్థిత్వం విషయం గురించి నిన్న కూడ ప్రధాన మంత్రి, రాష్ట్ర పార్టీ నాయకులు శ్రీ సి. బి. గుప్తా, శ్రీ కమలాపతి త్రిపాఠీల మధ్య ఇష్టాగోష్ఠి జరిగాయి.

కేంద్ర ఎన్నికల సంఘం తీర్పు జరుపబడిన అనంతరం ఈ విషయాన్ని హైకమాండ్‌లోని అయిదుగురు సభ్యుల కమిటీ నిర్ణయానికి వదిలివేయడం. కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం జరుగుతున్నందున ఈ కమిటీ సమావేశం జరగలేదు.

పార్టీ నుంచి పోయి ఇండిపెండెంట్ అభ్యర్థులుగా పోటీచేయడానికి నిర్ణయించుకొని, తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరిన తొమ్మిది మందికి కాంగ్రెస్ అభ్యర్థిత్వం యివ్వాలని శ్రీ సి. బి. గుప్తా ప్రధాన మంత్రితో వాదించినట్టు తెలుస్తున్నది. పార్టీ లోనుంచి ఒకటికి రెండుసార్లుపోయిన వారిని హరియానాలో అహ్వానిస్తున్నప్పుడు వీరికి అభ్యర్థిత్వం నిరాకరించడం సరియైనది కాదని ఆయన వాదించినట్టు తెలుస్తున్నది.

కొంతవర్చ జరిగిన తరువాత, తిరుగుబాటుదారులకు, పార్టీ నుంచి చీలినవారికి మధ్య తేడా చూడాలని అంగీకరించారు. కాంగ్రెసులో చేరిన తరువాత పార్టీకి వ్యతిరేకంగా ఓటుచేయనివారిని తిరుగుబాటుదారులుగా గుర్తించాలని. చిరుబాటుదారులుగా పరిగణించకూడదని అంగీకరించారు. ఈ సూత్రాన్ని అమలుజరిపితే, అలామ్మిది మందిలోను అరుగురికి పార్టీ అభ్యర్థిత్వం యివ్వవచ్చు.

ఇంకా ఎన్నిక చేయవలసిన మరికొన్ని స్థానాల విషయంలో అభ్యర్థుల విషయం కూడా సమావేశంలో పరిశీలించారు.

# ప్రత్యక్ష చర్యకు రాష్ట్ర గ్రామోద్యోగుల బెదరింపు

## సర్వేను నిబంధనావళికి తమ సూచనలను 15 వ తేదీలోగా ఆమోదించాలని విజ్ఞప్తి

విశాఖపట్టణం, డిసెంబర్ 13—

గ్రామాధికారుల దుసాయిదా నిబంధనావళికి తాము చేసిన సవరణలను ఈ నెల 15వ తేదీలోగా ప్రభుత్వం అంగీకరించని పక్షంలో, ఇష్టంలేకపోయినా గ్రామాధికారులు ప్రత్యక్ష చర్యకు సిద్ధమవుతున్నట్టు ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ డి. సత్యనారాయణ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

ఆయన ఆ ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు :

"గ్రామాధికారుల సర్వేను నిబంధనావళి పూర్తి చేయడంలో రెండు సంవత్సరాలకుపైగా జరుగుతున్న ఆస్యం, ఉద్యోగులను విచక్షణా రహితంగా తొలగించడానికి స్థానిక అధికారులకు సహాయపడుతున్నది.

"పొక్కూర్ మెంటు పనులలోగాని, అభివృద్ధి పన్నుం వసూళ్ళలోగాని వీరిపై పడిన అధిక పనిభారానికి ఇంతవరకు ప్రతిఫలం చెల్లించలేదు. తుదకు అదనపు భూమి పన్నుల లెక్కలు తయారు చేసినందుకు కూడా చాలా చోట్ల ప్రతిఫలం ఎవరికీ ముట్టలేదు.

"ఇప్పుడు వున్న సర్వేను నిబంధనావళి గ్రామాధికారుల వ్యవస్థకే తలవంపులుగాను, తప్పుల తడికగానుంటుంది. ప్రభుత్వం గ్రామాధికారుల గురించి మరొకరకంగా చెప్పినా. ఉద్యోగులు సేవకులు గానే పరిగణించబడుతున్నారు.

"నిబంధనావళికి గ్రామాధికారులుచేసిన సవరణంపై విస్తృతంగా రెండు మూడు సార్లు చర్చ జరిగినా స్పష్టమైన ఫలితాలు మాత్రం బయటకు రాలేదు.

"వీరి విషయంలో ప్రభుత్వం తీసుకొనవలసిన నిర్ణయాలకు అనవసర ఆమోదంపై ఉద్యోగులు ఆందోళనపడుతున్నారు."

శ్రీ సత్యనారాయణ తమ ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు :

"ప్రభుత్వ పిరపదికమైన అస్పష్ట ఉత్తర్వులు ఫలితంగా 20 వేల మంది ఉద్యోగులు ఇంకా "తాత్కాలికం"గానే పరిగణించబడుతున్నారు. వీరి భద్రత భవిష్యత్తులో ఎలా వుంటుందో తెలియదు.

"సరిసేను విడుమబద్ధం చేయవలసిన అవసరం వలుసార్లు ప్రభుత్వదృష్టికి కొనిపోబడింది.

అన్ని స్థాయిలలోను సిబ్బంది సంఘాలు కోర్కెల సాధనకు చేస్తున్న కృషి తృప్తివంతగాలేదు.''

"ప్రభుత్వం పెక్కుసార్లు జరిపిన చర్చలుగాని, సంప్రతింపులుగాని, ప్రాతిపదికగాని ఫలితాలను ఇవ్వలేదు,

''ఉద్యోగుల ఇబ్బందులను వెలిబుచ్చేందుకు అన్ని విధానాలు ప్రయోగించబడినాయి.

"ఇట్టి పరిస్థితులలో సుదీర్ఘ చర్చల అనంతరం ఇష్టం లేకపోయినా రాష్ట్ర గ్రామాధికారుల సంఘం నవంబరు 5 వ తేదీ సమావేశంలో ప్రత్యక్ష చర్యనా మార్గంలేదని తీర్మానించింది. ఈతీర్మానము ప్రభుత్వానికి పంపింది.

''కనుక, సత్సంబంధాలు నెలకొల్పడానికి అవాంఛనీయ పరిస్థితులు వాటిల్లకుండా (వాటిల్లితే ప్రభుత్వానిదే బాధ్యత) ప్రభుత్వం సక్రమ పంథా అమోదయోగ్యమైన పరిష్కారాలు చేయగలదని" భావిస్తున్నాను."

## నాగార్‌కోయిల్ ఉపఎన్నిక

### దాఖలైన మొత్తం ఎనిమిది నామినేషన్‌ల ఆమోదం

నాగర్‌కోయిల్, డిసెంబర్ 13— నాగర్‌కోయిల్ పార్లమెంటరీ ఉపఎన్నికలో నేడు నామినేషన్‌ల పరిశీలన పూర్తియింది.

మొత్తం ఎనిమిదిమంది అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేశారు. వారి నామినేషన్‌లు సక్రమంగా వున్నవని నేడు రిటర్నింగ్ ఆఫీసర్ నిర్ణయించారు,

నామినేషన్‌లు దాఖలు చేసిన అభ్యర్థులు వీరు : శ్రీ కామరాజ్ (కాంగ్రెసు), డాక్టర్ ఎం, మత్తయాస్ (ఇండిపెండెంట్), శ్రీ ఎం, కె. అలీ (మార్క్సిస్టు), శ్రీ పి. పి. వేకానంద (రిపబ్లికన్ పార్టీ), శ్రీ దురై స్వామి నాడార్ (ఇండిపెండెంట్), శ్రీ జి. క్రిస్టవర్ (ఇండిపెండెంట్), శ్రీ ఎస్. రాజగోపాలాచారి (ఇండిపెండెంట్), శ్రీ టి. వి. అంగన్న చెట్టియార్ (ఇండిపెండెంట్).

## బీహార్ కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నిక

### సీనియర్ నాయకులు అయిదుగురు పోటీచేయరూడదని కేంద్రకమిటీనిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 13—బీహార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అయిదుగురు వచ్చే మధ్యంతర ఎన్నికలలో పాల్గొనకూడదని కేంద్ర కాంగ్రెస్ ఎన్నికల సంఘం గత రాత్రి ప్రొద్దుపోయిన తరువాత నిర్ణయించింది. కేంద్ర ఎన్నికల కమిటీ ఈ విషయంపై చర్చించిన తరువాత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప బీహార్ కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులతో జరిపిన చర్చల అనంతరం ఈ నిర్ణయం చేశారు,

కేంద్ర ఎన్నికల కమిటీలో శ్రీ నిజలింగప్ప, ప్రధాన మంత్రి కూడా. బీహార్ సీనియర్ కాంగ్రెస్‌నాయకులు స్వచ్ఛందంగా ఎన్నికల నుంచి విరమించాలని అభిప్రాయం వెలిబుచ్చినట్టు తెలుస్తున్నది.

కాంగ్రెస్ అధ్యక్షునితో జరిపిన సమావేశానికి 21 మంది పార్లమెంటు సభ్యులు హాజరయ్యారు. అయిదుగురు నాయకులకు పార్టీ టిక్కెట్లు యివ్వకూడదని ఏభ్నాలుగు మంది పార్లమెంటు సభ్యులు చెప్పగా, అరులేక ఏడుగురు టిక్కెట్లు యివ్వాలని కోరారు.

కేంద్ర ఎన్నికల కమిటీ చేసిన ఈ నిర్ణయం పట్ల భిన్న విధాలుగా అభిప్రాయాలు వెల్లడిస్తున్నారు. ఈ నిర్ణయం మూలంగా ప్రజలలోను, రాష్ట్ర కాంగ్రెస్‌లోని యువకులలోను మంచి ప్రభావం ఉంటుందని కొందరు భావిస్తున్నారు.

టిక్కెట్లు యివ్వనందున సీనియర్ కాంగ్రెస్ నాయకులు హృదయపూర్వకంగా ఎన్నికలలో సహకరించక పోవచ్చునని, ఎన్నికల ఫలితాలపై దాని ప్రభావం వుండవచ్చునన్న కొంతమంది కాంగ్రెస్ వాదులు అభిప్రాయపడుతున్నారు. తమతమ అభ్యర్థులకే వారు మద్దతు యివ్వవచ్చునని, అందుమూలంగా ఎన్నికల తరువాత ఇబ్బందులు కలగవచ్చునని కూడా వారు భావిస్తున్నారు.

నలుగురు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు ఎల్. ఎన్. డూ, శ్రీకేదార్‌పాండే, శ్రీధర్మవీరేస్సిన్హా, శ్రీబాలేశ్వరరాయ్‌లు-కేంద్ర ఎన్నికలకమిటీ నిర్ణయంపట్ల తమ హర్షాన్ని వెలిబుచ్చారు.

### అభ్యర్థుల నిర్ణయం

బీహార్‌లో వచ్చే మధ్యంతర ఎన్నికలలో పోటీచేయడానికి కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘం గత అర్ధరాత్రి సమావేశం ముగింపుచేసే సమయానికి రెండు వందలకుపైగా అభ్యర్థులను ఎన్నికచేసింది. మొత్తం 318 మందిని ఎన్నికచేయవలసి వుంది. మిగిలిన అభ్యర్థుల ఎన్నికను నేడు పూర్తిచేస్తారు.

## జోర్డాన్ ఫిరంగి స్థావరాలపై ఇజ్రాయెల్ విమానాల దాడి

అమ్మాన్, డిసెంబర్ 13— ఇజ్రాయెల్ జెట్ విమానాలు నిన్న ఉదయం జోర్డాన్‌లో ప్రవేశించి షేక్ హుస్సేన్ పంతెన ప్రాంతంలోని ఫిరంగి స్థావరాలపై బాంబులు వేసినట్టు సైనిక ప్రతినిధి ఒకరు ఇక్కడ చెప్పారు.

నాలుగు విమానాలు వది నిమిషాలసేపు దాడి చేశాయని, అయితే నష్టాలు ఏమీ జరగలేదని ఆ ప్రతినిధి తెలియజేశారు.

ఇజ్రాయెల్ శకటాలికి, జోర్డానియన్ కాల్పుల దళాలకుమధ్య 35నిమిషాలు పోరాటం జరిగిన తరువాత ఈ దాడి జరిగింది.

ఒక భవనం దెబ్బతిన్నది. ఇజ్రాయెల్ శకటం నాశనమైందని ఆ ప్రతినిధి చెప్పారు.

## ఇండో-నేపాల్‌ల మధ్య భూమి తగాదా వార్త

### ఆ దేశ రాయబారి ఖండించినట్టు లోకసభలో డిప్యూటీ మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 13— భారతదేశంలో నేపాల్‌కు సరిహద్దు భూభాగం విషయంలో (సుస్తా ఆటవీ ప్రాంతం) తగాదా వున్నట్టు పత్రికలలో వచ్చిన వార్తలను ఢిల్లీలోని నేపాల్ రాయబారి ఖండించినట్టు విదేశీ వ్యవహారాల శాఖ డిప్యూటీ మంత్రి సురేంద్రపాల్ సింగ్ నేడు లోకసభలో తెలియజేశారు.

పత్రికా వార్తలు ప్రాతిపదికగా రీసర్వేకొనవి, ఉభయదేశాల మధ్య భూసంబంధ తగాదాలు లేవని సభవారిని తప్పుదోవ పట్టించడానికి డిప్యూటీ మంత్రి విన్న ప్రకటన చేశారని జనసంఘం పక్షనాయకుడు శ్రీ దాజ్‌పాయ్ ఆరోపించారు.

పత్రికా వార్తలను గురించి విదేశాంగ కార్యదర్శి స్వయంగా నేపాల్ రాయబారితో మాట్లాడారని, నేపాల్ పౌరుల అరెస్టును గురించి నోటిమాటగా చెప్పానని, అది తప్పుగా పత్రికలు చిత్రించాయని ఆ రాయబారి తెలియజేసినట్టు డిప్యూటీ మంత్రి చెప్పారు. ఉభయ దేశాల మధ్య భూమి తగాదా ఉన్నదన్న విషయాన్ని రాయబారి విరాకరించారని ఆయన చెప్పారు.

ఆ నలుగురు నేపాలీ పౌరులను భారతీయ పోలీసులు అరెస్టుచేసిన ప్రాంతంపై భారతదేశ పరిపాలనా కంట్రోలు ఉన్నదా? అని శ్రీ దాజ్‌పాయ్ అడిగిన ప్రశ్నకు, తప్పు భూభాగంలో అరెస్టు చేసినట్టు నేపాల్ అధికారులు అంటున్నారని డిప్యూటీ మంత్రి తెలియజేశారు.

## కాశ్మీర్‌లో పాక్ ఏజంట్ల అరెస్టు

### ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ వివరణ

జమ్మూ, డిసెంబర్ 13 — కాశ్మీర్‌లో విధ్వంసకర చర్యలతో సంబంధం కలిగివున్న పాకిస్తాన్ ఏజంట్లను పలువురిని పట్టుకున్నట్టు కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎమ్. సాదిక్ నిన్న ఇక్కడ వెల్లడించారు.

భారత భూభాగంలోకి ప్రవేశించినవారు కొందరు ప్రజలలో భయాందోళనను రేకెత్తించడానికి ప్రయత్నించినట్టు అయన చెప్పారు.

లొంబాయికి బయలుదేరి వెళ్ళబోయేముందు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ సాదిక్, పాకిస్తాన్ ఏజంట్ల చర్యలన్నీ పరస్పర సంబంధం కలిగి వున్నట్టు చెప్పారు.

కొన్ని కొత్త కేసులు కూడా పుంచడం మూలంగా ఇంతకంటె వివరాలు తాను చెప్పజాలనని ఆయన పేర్కొన్నారు.

శ్రీ గజేంద్రగడ్కర్ నిపార్సుల విషయంపై అడిగిన ఒక ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ వాటిని తాను పూర్తిగా పరిశీలించలేదు కనక ఏమీ చెప్పజాలనని అన్నారు.

నిపార్సులను మొత్తం పూర్తిగా అమలు పరచలేక పోతున్నప్పటికి ముఖ్యమైన వాటిని, రాష్ట్ర ఐక్యతను పెంప

# జపాన్ తోడ్పాటుతో విరివిగా పరిశ్రమల స్థాపన

## హైదరాబాద్‌వద్ద బాల్‌బేరింగ్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేస్తూ శ్రీ గురుమూర్తి ఆశాభావం

హైదరాబాద్, డిసెంబర్ 13—

ఇక్కడకు సమీపంలో మౌలాలీవద్ద ప్రభుత్వరంగంలో నిర్మాణం కానున్న బాల్‌బేరింగ్ కర్మాగారానికి రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ బి వి గురుమూర్తి నిన్న సాయంత్రం శంకుస్థాపన చేశారు.

జపాన్‌కుచెందిన కోయో సెయికో కంపెనీ లిమిటెడ్ సహకారంతో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ ఈ ఫ్యాక్టరీని నిర్మిస్తున్నది.

నూతనంగా ఏర్పడబోయే ఈ ఫ్యాక్టరీ 'ఇండో-జపాన్ ప్రెసిషన్ బేరింగ్స్ లిమిటెడ్' అని పిలుస్తారు దీనికి పెట్టబడి మూడున్నర కోట్లు.

జపాన్ సహకారంతో మరికొన్ని పరిశ్రమలను ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పడాన్ని ఈ సంస్థ నాంది కాగలదన్న ఆశాభావాన్ని శ్రీ గురుమూర్తి వెలిబుచ్చారు.

వచ్చే సంవత్సరం డిసెంబరుకు ఫ్యాక్టరీ యంత్రాలు వస్తాయి. వెంటనే ఉత్పత్తి ప్రారంభమవుతుంది.

ఉత్పత్తి ప్రారంభం కాక మునుపు జపాన్‌కు చెందిన కోయో సెయికో కంపెనీ తయారుచేసిన బాల్‌బేరింగ్స్‌ను ఆంధ్రప్రదేశ్‌ను ముఖ్య అమ్మకందారులుగా నియమించడం ఈ ఎగుమతిలో విశిష్ట లక్షణం.

రాష్ట్రంలో కార్లు లేకపోతే స్కూటర్ల కర్మాగారం నెలకొల్పడాని ఈ ఫాక్టరీ ప్రధాన కేంద్రం కాగలదన్న నమ్మకాన్ని శ్రీ గురుమూర్తి వెలిబుచ్చారు.

తమకు కావలసిన రకరకాల బాల్‌బేరింగులను రైల్వేవారు ఈ ఫ్యాక్టరీ నుంచే కొనుగోలు చేయగలర్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

కోయో సెయికో తయారుచేసే బాల్ బేరింగ్స్ ప్రపంచంలోని ఏ ప్రముఖ సంస్థ ముఖ్యంగా అమెరికన్, స్వీడిష్ సంస్థల బాల్ బేరింగ్స్‌కు నాణ్యంలోగాని ధరలో గాని తీసిపోవని వక్కాణించారు.

రాష్ట్ర పరిశ్రమాభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ బసిరెడ్డి మంత్రికి స్వాగతం చెప్పారు.

### రాష్ట్రంలో స్కూటర్ల తయారీ

నూటికి నూరుపాళ్ళు దేశీయమైన స్కూటర్లను త్వరలో ఉత్పత్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం విశ్వసించిందని. అందుకు కావలసిన లైసెన్సు కోసం కేంద్రాన్ని కోరగలదని పరిశ్రమల మంత్రి చెప్పారు.

ఈ ఇండో-జపాన్ ప్రెసిషన్ బేరింగ్స్ కంపెనీ రాష్ట్ర పరిశ్రమాభివృద్ధికి తోడ్పడగలదని సంవత్సరానికి వంద కోట్ల రూపాయల చొప్పున పెట్టుబడి పెట్టాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని శ్రీ గురుమూర్తి అన్నారు.

కొలుత జపనీస్ కంపెనీ అధ్యక్షులు శ్రీ ఇవో ఇకెదా మాట్లాడుతూ సంయుక్త యాజమాన్యం క్రింద ఇండియాలో పెద్ద ఎత్తున బాల్‌బేరింగ్స్ ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగంలో నెలకొల్పడం ఇదే ప్రథమమని అన్నారు.

## దక్షిణ మధ్య రైల్వే

సామాను రవాణా మరియు పార్సిలు వాగన్లు/ బండ్లకొరకు ఇండెంట్ రిజిస్ట్రేషన్ నిమిత్తం రిజిస్ట్రేషన్ రుసుము లేవీ

సరుకుల బండ్లు విషయంలో వసూలు చేసే రిజిస్ట్రేషన్ రుసుమునే సామాను రవాణా మరియు పార్సిలు వాగను/ బండ్ల కొరకు ఇండెంట్ల రిజిస్ట్రేషన్ మిత్తం విధించాలని నిర్ణయించడమైనది

సామాను రవాణా మరియు పార్సిలు వాగన్లు/ బండ్లు రిజిస్ట్రేషన్ రుసుం లేవీ విధింపు తేదీ 1.1.1969 నుండి అమలులోకి వస్తుంది

చీఫ్‌కమర్షియల్ సూపరింటెండెంటు,

సికిందరాబాద్

PUB 234/68

## పంజాబ్ కాంగ్రెస్ అభ్యర్థులు

### రాష్ట్ర ఎన్నికల కమిటీచే మరి 22 మంది నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 13— పంజాబ్‌లో జరిగే మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం విషయంపై నిన్న ఇక్కడ జరిగిన ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం 22 మంది అభ్యర్థులను ఎన్నిక చేసింది

చండీఘర్‌లో లోగడ జరిగిన కమిటీ సమావేశంలో 75 మంది అభ్యర్థులను ఎన్నిక చేసింది 104 మంది స్థానాలలోను ఇంకా ఏడు స్థానాలలో అభ్యర్థులనుమాత్రం నిర్ణయించవలసి ఉంది

## ఇండియా, నేపాల్‌లకు సరిహద్దు వివాదం కలదా ?

### మంత్రి ప్రకటన ఇందుకు భిన్నంగా వున్నట్టు లోకసభలో శ్రీ బాజ్‌పాయ్ ఆరోపణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 13— ఇండియా, నేపాల్‌ల మధ్య సరిహద్దు వివాదం ఏమీ లేదని విదేశీ వ్యవహారాల ఉపమంత్రి ప్రకటన చేశారని. అయితే ఇండియాలోని నేపాల్ రాయబారి ఇందుకు విరుద్ధంగా వున్న ప్రకటన చేశారని. ఈ రెండింటిలో ఏది వాస్తవమో తెలపాలని జనసంఘం నాయకుడు శ్రీ ఎ. బి. బాజ్‌పాయ్ నిన్న లోకసభలో కోరారు.

ఇరుదేశాల మధ్య వివాదగ్రస్తమైన 2000 విఘాల ప్రాంత మున్నదని, దానిని సంయుక్త సర్వేబృందం గుర్తించవలసి వున్నదని నేపాల్ రాయబారి నిన్న ఉపమంత్రి శ్రీ సురేంద్రపాల్‌సింగ్ ప్రకటించిన తరువాత. తెలియజేశారని శ్రీ బాజ్‌పాయ్ వివరించారు.

పథను ఫెడ్రతోవ పట్టించాలని ప్రభుత్వం అభిలషించడం లేదని, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్ వివరించారు.

ఈ విషయాన్ని పరిశీలించడానికి ప్రభుత్వానికి కొంత వ్యవధి అవసరమని ఆయన చెప్పారు.

## విదేశాలు వెళ్ళిన అధికారుల హోటళ్ళ ఖర్చులు

### పార్లమెంటుకు పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీ సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 13— విదేశాలలో వున్న కాలంలో అధికారులు హోటళ్ళలో వున్నందుకు అలవెన్సులు చెల్లించే విషయంలో రూల్సును త్వరగా రూపొందించవలసిందని పార్లమెంటును పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీ కోరింది.

కమిటీ తన 33వ నివేదికను నిన్న ఉభయ సభలకు సమర్పించింది.

ఈ అంశంపై ప్రభుత్వం ఎన్నడో ఫారిన్ సర్వీస్ ఇన్‌స్పెక్టొరేట్‌తో సంప్రతింపులు ప్రారంభించిందని. త్వరలోనే నిర్ణయం కుదరవచ్చునని ఆ నివేదికలో వున్నది.

నెలకు ఎనిమిది వందలు మాత్రమే జీతం తీసుకొంటున్న ఒక ఆఫీసరు విదేశాలలో 55 రోజులు మాత్రమే వున్నందుకు 13 వేల 860 రూపాయలు ఖర్చు చేసిన సంగతిని ప్రభుత్వం దృష్టికి పూర్వపు లోకసభ పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీ తెచ్చింది.

# శాంతి సమావేశంలో వివిధ పక్షాల స్థానాలు

## వాషింగ్టన్, సైగాన్‌ల మధ్య అంగీకారం

పారిస్, డిసెంబర్ 13—

వియత్నాం విస్తృత శాంతి సమావేశపు టేబుల్ స్వరూపం సమస్యపై నిన్నరాత్రి అమెరికా, దక్షిణవియత్నామీస్ ప్రధాన ప్రతినిధుల మధ్య అంగీకారం కుదిరింది. దాని ప్రకారం అర్ధవలయాకారం గల రెండు టేబుల్స్‌గాని, సగానికి విభజించిన ఒకేరౌండు టేబుల్‌గాని ఏర్పాటుచేయవలసి వుంటుంది.

అమెరికా, దక్షిణ వియత్నాం ప్రతినిధులు దాదాపు గంటన్నరపాటు చర్చలు జరిపిన తర్వాత ఇట్టి ప్రతిపాదన రూపొందించారు.

అమెరికా ప్రతినిధివర్గం ఉపనాయకుడు శ్రీ వ్యాన్స్ నేడు ఉత్తర వియత్నాం ప్రతినిధివర్గం ఉపనాయకుడు కర్నల్ హోవ్యాన్‌లాతో సమావేశం జరిపినప్పుడు ఈ కొత్త ప్రతిపాదన గురించి చర్చించగలరని భావిస్తున్నారు.

దక్షిణ వియత్నాం ప్రతినిధివర్గం క్రిందటి ఆదివారంనాడు ఇక్కడికి వచ్చిన తర్వాత విస్తృత సమావేశపు టేబులు విషయమై సూచించిన ప్రతిపాదనలలో ఇది నాల్గవది. మొదటి మూడు ప్రతిపాదనలపై ఉభయ పక్షాల మధ్య అంగీకారం కుదరలేదు.

### అమెరికా విమానం కూల్చివేత

టోక్యో, డిసెంబర్ 13—నిన్న ఉత్తర వియత్నాంపై దాడిచేసిన అమెరికా స్వయం చోదితమైన విమానాన్ని కూల్చివేసినట్టు హానోయ్ వార్తాసంస్థ ప్రకటించింది.

ఉత్తర వియత్నాం రాజధాని గగన పరిధిని అతిక్రమించిన అమెరికా విమానాన్ని సాయుధ బలాలు, ప్రజలు కూల్చివేసినట్టు ఆ సంస్థ తెలియజేసింది.

### పారిస్, వాషింగ్టన్‌లకు సైగాన్ ప్రతినిధి వర్గం

సైగాన్, డిసెంబర్ 13—శాంతి చర్చల పట్ల సైగాన్ అభిప్రాయాలకు సమర్థనను సాధించడానికి పారిస్, వాషింగ్టన్‌లకు 20 మంది ప్రతినిధులను పంపడానికి నిన్న దక్షిణ వియత్నాం ప్రజాప్రతినిధులసభ నిర్ణయించినట్టు అభిజ్ఞవర్గాలు తెలియజేశాయి.

ఈ నిర్ణయం ప్రకారం పదిమంది చొప్పున గల రెండు ప్రత్యేక బృందాలు ఉభయ రాజధానులను సందర్శిస్తాయి.

### వియత్నాం యుద్ధంలో 30 వేలమంది అమెరికన్‌ల మృతి

సైగాన్, డిసెంబర్ 13— వియత్నాం యుద్ధంలో మృతులైన అమెరికన్‌ల సంఖ్య 30 వేల వరకు పెరిగినట్టు నిన్న సైనిక ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

డిసెంబర్ ఏడవ తేదీతో అంతమైన వారంలో జరిగిన సంఘర్షణలలో 192 మంది అమెరికన్‌లు విహతులైనారు.

### వియత్నాంనుంచి అమెరికా నిష్క్రమణ

#### పూర్తిగా జరగాలని మార్క్ హాట్‌ఫీల్డ్ అభిభాషణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 13—వియత్నాం, వ్యవహారంనుంచి అమెరికా పూర్తిగా విరమించుకొనాలని అమెరికన్ సెనెటర్ మార్క్ ఒ. హాట్‌ఫీల్డు తమ అభిప్రాయం వ్యక్తపరచారు.

"ప్రస్తుత విధానంలోనే వ్యవహరించిన పక్షంలో అమెరికా ఏకాకిగా అయిపోయే ప్రమాదం వున్నది" అని ఆయన అన్నారు.

అమెరికన్ ప్రజలు తమ రక్తాన్ని, ధనాన్ని ప్రతిఫలంలేని ఇట్టి కార్యక్రమాలకు వెచ్చించి అలసిపోయి వున్నారని, ఈ వ్యవహారం నుంచి అమెరికా అతి త్వరలో బయటపడాలని ఆయన అన్నారు.

"బయట ప్రభుత్వం ఏదీ ఒక సమస్యను పరిష్కరించవలాలదు. ప్రపంచం చుట్టూ చిన్న చిన్న అమెరికాలను సృష్టిస్తూ పోతాలం. ఒకరిని సమర్థించే పాత్ర వహించవచ్చు అయితే దేని ప్రధాన పాత్ర వహించరాదు." అని ఆయన అన్నారు.

"వియత్నాం సమస్యను వియత్నాం ప్రజలే పరిష్కరించుకోవాలి అమెరికా కాదు. సైగాన్ ప్రభుత్వానికి ప్రజల ఈనాడు పలుకుబడిగాని, విశ్వాసం ఏమాత్రం లేవు' అని ఆయన వివరించారు

"వియత్నాం నుంచి సంపూర్ణ విరమణ అమెరికా లక్ష్యం కావాలి. అయితే ఇది ఒక సారి జరిగేది కాదు కాలక్రమేణ జరగాలి" అని ఆయన స్పష్టం చేశారు

## సభకు హోం మంత్రి శ్రీ చావన్ గైర్‌హాజర్

### శ్రీ బాజ్‌పాయ్ తీవ్ర నిరసన

న్యూఢిల్లీ, డిసెంబర్ 13—అత్యవసర సర్వీసుల బిల్లుపంటి ప్రధానంశంపై చర్చ జరుగుతుండగా హోంమంత్రి శ్రీ వై బి చావన్ సభలో లేనందుకు జనసంఘం నాయకుడు శ్రీ ఎ. బి. బాజ్‌పాయ్ నిన్న తీవ్ర నిరసన తెలియజేశారు.

శ్రీ బాజ్‌పాయ్ వాదనను శ్రీ ఎస్ ఎం బెనర్జీ. శ్రీ సి. సి. దేశాయి శ్రీ మధు లిమాయే ప్రభృతులు బలపరిచారు

ఈ బిల్లును చర్చిస్తుండగా సభలో హోం మంత్రి శ్రీ చావన్ గైర్ హాజరు కావడంలో ఔచిత్యాన్ని గురించి శ్రీ బాజ్‌పాయి నిరసన తెలిపారు.

హోం మంత్రి శ్రీ చావన్‌కు తీరుబడి లేదని సభలో తెలియజేయడం జరిగింది

మంత్రికి తీరుబడిలేకపోతే చర్చను వాయిదావేయడం మంచిదని శ్రీ బాజ్‌పాయ్ అన్నారు.

శ్రీ చావన్ రాజధానిలో లేరని హోం శాఖ స్టేట్ మంత్రి శ్రీ వి సి శుక్లా చెప్పారు.

శ్రీ బాజ్‌పాయ్: ప్రధానమైన విషయాన్ని సభవారు చర్చిస్తున్నప్పుడు ఆయన ఎందుకు బయటకువెళ్ళారు?

ఈ బిల్లును శ్రీ శుక్లా ప్రతిపాదించారని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్ చెప్పడంతో శ్రీ బాజ్‌పాయ్ ఆగ్రహావేశుడై హోం మంత్రి శ్రీ చావన్ సభకు హాజరు కాకపోవడం సభా హక్కుల ఉల్లంఘన అని అన్నారు.

## ఉత్తరప్రదేశ్‌లో ఉపాధ్యాయుల సమ్మె

### ప్రభుత్వ-కార్యాచరణ కమిటి ప్రతినిధుల మధ్య చర్చలు విఫల్యం

లక్నో, డిసెంబర్ 13—ఉన్నత సెకండరీ పాఠశాలలోపాధ్యాయుల కోర్కెల విషయంలో పరిష్కారం కుదిర్చేందుకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వానికి, మాధ్యమిక శిక్షక సంఘ ప్రతినిధులకు మధ్య నిన్న ఇక్కడ జరిగిన చర్చలు విఫలమైనాయి.

కొఠారి కమిషన్ సిఫారసులను అమలు జరపాలని కోరుతూ ఉపాధ్యాయులు గత పన్నెండు రోజులుగా సమ్మె చేస్తున్నారు.

కేంద్ర ఆర్థికశాఖలో కార్యదర్శిగా పనిచేసిన శ్రీ దహేజియా తమ ప్రసంగంలో పనరులను ఇంకా ఎక్కువగా సేకరించడానికి గ్రామీణ ప్రాంతాలలోని అధికాదాయ వర్గాలవారు దేశ ఆర్థికాభివృద్ధి కృషిలో ప్రముఖ పాత్ర వహించేట్టు చేయాలని సూచించారు.

వ్యవసాయరంగం నుంచి ప్రత్యక్ష పన్నులద్వారా వచ్చే ఆదాయం 1960-61లో 1.5 శాతం వుండగా 1966-67 కు 0.8 శాతానికి తగ్గినదని ఆయనఅన్నారు. 1960-61లో దేశంలోని వ్యవసాయాదాయం 6,954 కోట్లు వుంటే వ్యవసాయ పన్నులు 106.75కోట్ల వరకు వుండేవి. వ్యవసాయాదాయం ఈ ఏడు ఏండ్లలోను 12,051 కోట్లకి పెరగగా, వ్యవసాయ పన్నులు ఇరిగేషన్ చార్జీలు మినహాయిస్తే 100.1 కోట్లకు తగ్గినట్టు ఆయన చెప్పారు.

# ప్లెబిసైట్ ఫ్రంట్ పై చట్టబద్ధమైన చర్య

## తొందరపాటు కాగలదని లోకసభలో హోంమంత్రి శ్రీ వై. బి. చావన్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 13—

దేశం నుంచి విడిపోవాలని ప్రచారం చేస్తున్నదనే ఆరోపణపై కాశ్మీర్‌లోని ప్లెబిసైట్ ఫ్రంట్‌పై చట్టబద్ధ చర్యతీసుకొనడం తొందరపాటు చర్య అవుతుందని హోంశాఖ మంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు లోకసభలో ప్రశ్నోత్తరాలసమయంలో చెప్పారు.

విడిపోవాలని ప్రబోధంచేస్తున్న ప్లెబిసైట్ ఫ్రంట్‌పైన, ఇతర పాకిస్తానీ అనుకూల వ్యక్తులపైన ప్రభుత్వం ఏమిచర్యలు తీసుకొన తలపెట్టిందని శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ హోం మంత్రి ఈ విషయం చెప్పారు.

అటువంటి వ్యక్తులపై చట్టవిరుద్ధ చర్యలచట్టం క్రింద చర్యలను తీసుకొనే విషయం పరిశీలించే ముందు, స్పష్టమైన ఆచరణసాధ్యమైన రాజకీయ అంచనాను వేయవలసి ఉందనికూడా మంత్రి చెప్పారు.

## ఒరిస్సా మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం ఓటమి

భువనేశ్వర్, డిసెంబర్ 13—స్వతంత్ర, జనకాంగ్రెసు మిశ్రమమంత్రివర్గంపై ప్రతిపక్షాలు ప్రతిపాదించిన అవిశ్వాసతీర్మానాన్ని ఒరిస్సా శాసనసభ నిన్న 70-47 ఓట్ల తేడాతో తిరస్కరించింది.,

శ్రీ తీర్మానాన్ని ఎస్.ఎస్.పి. సభ్యుడు శ్రీ నారాయణ్ సాహూ ప్రతిపాదించగా ప్రతిపక్షాలు కాంగ్రెసు, పి. ఎస్. పి. కమ్యూనిస్టు పార్టీలు బలపరిచాయి.

# మధ్యప్రదేశ్ మంత్రివర్గ వ్యవహారంపై చర్చలు

## ఎస్. వి. డి. సమర్థవంతంగా పనిచేయడానికి కొన్ని ప్రతిపాదనలు రూపొందినట్టు వార్త

గ్వాలియర్, డిసెంబర్ 13—

జనసంఘ్ నాయకులకు, కాంగ్రెస్ తిరుగుబాటుదారుల వర్గానికి మధ్య శివపురిలో జరుగుతున్న చర్చలలో సంయుక్త విధాయక్‌దళ్ శక్తివంతంగా పనిచేయడానికి వీలుగా కొన్ని ప్రతిపాదనలు చేయబడినట్

## మొవ్వ సమితిలో శ్రమదానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, డిసెంబరు 13 — కృష్ణా జిల్లా మొవ్వ పంచాయతీ సమితికి చెందిన అయ్యంకిలో శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి యువజన సంఘం సభ్యులు 35 మంది వరి కోతకు వెళ్ళి ఆ కూలిని యువజన సంఘానికి విరాళంగా ఇచ్చారు.

మొవ్వ శ్రీ లలితా మహిళా మండలి సభ్యులు కూడా వరి పైరు కోతకు వెళ్ళి శ్రమ దానం చేశారు.

### బి. డి. ఓకి వీడ్కోలు

బందరు, డిసెంబరు 13 — కృష్ణాజిల్లా మొవ్వ బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ కె.పి. గురువాచార్యులు బదిలీ అయిన సందర్భంగా సమితి కార్యాలయంలో సమితి ప్రెసిడెంటు శ్రీ తాతా వెంకటస్వామి అధ్యక్షతన మొన్న వీడ్కోలు సభ జరిపారు.

ఆ పదవికి కొత్తగా నియమించిన శ్రీ తాడేపల్లి వెంకటేశ్వరరావుకు కూడా స్వాగతం పలికారు.

మొవ్వ సమితి ఉపాధ్యాయ సంఘం వారు కొదాలిలో ఎర్పాటు చేసిన వీడ్కోలు సభకు స్థానిక హైస్కూలు హెడ్మాష్టరు శ్రీ డి. గోపాలకృష్ణయ్య అధ్యక్షత వహించారు.

సమితి సిబ్బంది, స్థానిక ప్రముఖులు, ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన ఆయా సభలలో శ్రీయుతులు బి. అర్జునపాల్, కోటేశ్వరరావు ప్రసాదరావు, రాజు, బసవలింగం, వెంకటేశ్వరరావు, రంగారావు శ్రీ గురువాచారి పేపలను ప్రశంసించారు.

వక్కలుడ్డలో పంచాయతీ, మహిళా మండలి సంయుక్తంగా వీడ్కోలు సభను జరిపారు. ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు శ్రీ గంటయ్య, శ్రీ దుమ్మల వెంకటేశ్వరరావు స్వాగతం, వందన వచనాలు పలికారు. బి. డి. ఓ. తమకు జరిగిన సన్మానానకు ఉచిత రీతిన కృతజ్ఞతలను తెలిపారు.

## వర్గీకృత ప్రకటన

### టెండరు

"ఏలా పు-టే ఆలా" అనే ప్రాతిపదికపై దాదాపు 40 ఉన్నుల పశుపోషణ మిక్చర్‌లను కొనుగోలు నిమిత్తం టెండర్లు ఆహ్వానించడమైనది. ఆఫీసు పనివేళలలో, ఈస్టుకోస్టు ప్లాంటు మిర్స్ (ప్రైవేట్) లిమిటెడ్, కృష్ణా సిమెంటు వర్క్సు పి. ఓ., (తాడేపల్లి వద్దనున్న మిల్లులు), గుంటూరు జిల్లా (ఎ. పి.) వద్ద ఏ పని రోజునైనా పరిశీలించవచ్చును.

## బందరు వార్తలు

### స్థానిక కళాశాలకై అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, డిసెంబరు 13 — స్థానిక లేడీ యాంప్తిల్ ప్రభుత్వ స్త్రీల హయ్యర్ సెకండరీ స్కూలును మహిళా కళాశాలగా మార్చవలెనని ఇక్కడి రోటరీ క్లబ్బు ఆధ్వర్యాన ఏర్పడిన "ఇస్పిరి హీల్ క్లబ్బు" బహిరంగ సభలో ప్రభుత్వాన్ని, విద్యాశాఖ డైరెక్టరును కోరుతూ తీర్మానించారు.

ఎల్. బి. సి. డివిజనల్ మేనేజరు శ్రీ మాకర్ల రామారావు భార్య శ్రీమతి ఎం. కాంతామణి రామారావు సభకు అధ్యక్షత వహించారు.

డాక్టరు తురుపాటి సుబ్రహ్మణ్యేశ్వరరావు, డాక్టరు దాలిపర్తి సుబ్బారావు, శ్రీమతి డి. వి. రమణమ్మ, కుమారి జయలక్ష్మి మున్నగు ప్రభృతులు బందరులో స్త్రీల కళాశాల ఆవశ్యకతను వివరిస్తూ ప్రసంగించారు.

### తైలవర్ణ చిత్రపటం

బందరు, డిసెంబరు 13 — మాజీ శాసన సభ్యుడు, రాష్ట్ర కార్మిక నాయకులు కీర్తిశేషులు డాక్టరు రాళ్ళపల్లి అచ్యుతరామయ్య తైలవర్ణ చిత్రపటాన్ని బందరు మునిసిపల్ కౌన్సిల్ హాలులో శాసన సభ్యులు శ్రీ బూర గడ్డ నిరంజనరావు ఆవిష్కరించారు.

మునిసిపల్ కౌన్సిలరు శ్రీ వడ్డి రంగారావునాయుడు ఈ చిత్రాన్ని బహూకరించారు.

ఆవిష్కరణ సభకు మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ పన్నాల చేబ్రోలుపాంరావు అధ్యక్షత వహించారు. ఎడువుకు పెద్దలు డాక్టరు అచ్యుతరామయ్య సేవాకిరణాలని కొనియాడి, ఆయన ప్రతిభకు జోహారు అర్పించారు.

### బందా మృతికి సంతాపం

బందరు, డిసెంబరు 13 — సుప్రసిద్ధ రంగస్థల నటుడు, విజయవాడ ఆకాశవాణి నాటకశాఖ ప్రాయోజకుడు శ్రీ బందా కనకలింగేశ్వరరావు మృతికి స్థానిక శ్రీ జనతా అర్బన్ బ్యాంకువారు శ్రీ పి. వి. నారాయణరాజు అధ్యక్షతన సమావేశమై సంతాప తీర్మానం చేశారు.

శ్రీ బందా బహుముఖ సేవలను శ్రీయుతులు విన్నకోట వెంకటేశ్వరరావు, వెనిగళ్ళ వెంకటరత్నంచౌదరి, గజ్జల వెంకట వీరరాఘవస్వామి వర్ణించారు.

స్థానిక డాక్టరు రాజారావు అర్బన్ అకాడమీ సభ్యులు శ్రీ పిల్లారిశెట్టి విశ్వనాథమూర్తి అధ్యక్షతన సంతాప తీర్మానం చేశారు.

### డాక్టరు అంబేద్కరు వర్ధంతి

బందరు, డిసెంబరు 13 — డాక్టరు అంబేద్కరు వర్ధంతి ఉత్సవం స్థానిక రాజీవరావు సోషల్ వెల్ఫేర్ హాస్టలులో విద్యార్థి సంఘంవారు శ్రీ ఎస్. శామ్యుయేల్ అధ్యక్షతన జరిపారు. అంబేద్కరు ఆశయాలను వివరిస్తూ శ్రీయుతులు గోవాడ విజేతణరావు, లంకపల్లి వెంకటరామయ్య ప్రభృతులు ప్రసంగించారు.

### కామకోటి పీఠాధిపతి

బందరు, డిసెంబరు 13 — శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి గత నెల రోజులుగా బందరులో మకాం చేశారు. ఇటీవల ఆంధ్ర జాతీయ కళాశాల ఎన్నికయినదానంలో రక్షా కార్మికుల కుటుంబాలవారికి శ్రీ చంద్రశేఖరేంద్రస్వామి, శ్రీ జయేంద్ర సరస్వతీ స్వామి రామనామం జపించవలసినదిగా విజ్ఞప్తిచేశారు.

రక్షా కార్మిక సహకార సంఘం అధ్యక్షులు శ్రీ పిన్నకోట రామలింగం కృతజ్ఞతలను తెలియజేశారు. కార్మికులకు శ్రీ వెంకటేశ్వరస్వామి చిత్ర పటాలను ఉచితంగా పంచిపెట్టారు.

పదవ తేదీన స్వామి బందరునుంచి దివి తుమ్మిడిమీదుగా గుడివాడ వెళ్ళారు. భక్తులందరు వీడ్కోలు నీరాజనం సమర్పించారు.

### కాంగ్రెసు సమావేశం

బందరు, డిసెంబరు 13 — స్థానిక జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో పట్టణ కాంగ్రెసు కార్యవర్గం సభ్యుల సమావేశం సంఘం ప్రెసిడెంటు శ్రీ నాయుడు నాగేశ్వరరావు అధ్యక్షన జరిగినది.

మహాత్మా గాంధి శత జయంత్యుత్సవాలను వైభవంగా జరపడానికి నిర్ణయించారు.

### కవుల సన్మాన సంఘం

బందరు, డిసెంబరు 13 — రాష్ట్రంలో వున్న ప్రముఖ తెలుగు కవులను బందరు ఆహ్వానించి వారిని ఘనంగా సన్మానించడానికి, పేద కవులు వ్రాసిన గ్రంథాలను ప్రచురించుటనేందుకు వారికి ఆర్థిక సహాయం కల్పించడానికి విశ్వసించి శ్రీ ఎస్. శ్యాముయేలు కన్వీనరుగా మొన్న స్థానిక లయన్సుక్లబ్బు గోల్డెన్ జూబ్లీ హాలులో ఏర్పాటుచేసిన సమావేశానికి శ్రీ మురాల లక్ష్మీపతి అధ్యక్షత వహించారు. నోబుల్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎ. ఎఫ్. త్యాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ కిందివారితో సన్మానసంఘాన్ని రూపొందించారు: శ్రీ ఎ. ఎఫ్. త్యాగరాజు అధ్యక్షులు. శ్రీ మురాల లక్ష్మీపతి ఉపాధ్యక్షులు, శ్రీ బొర్రా వెంకటస్వామి ప్రధాన కార్యదర్శి, శ్రీ గోవాడ విజేతణరావు సంయుక్త కార్యదర్శి: డాక్టరు నూకాల ప్రకాశరావు కోశాధికారి.

శ్రీయుతులు అంతెం వెంకటపతి, ఎస్. శ్యాముయేలు, అమ్ముల వెంకటేశ్వరరావు, తెనాలి శౌరి, విడియాల చంద్రశేఖరరావు, జి. రంగదాసు, గోవాడ వెంకటేశ్వరరావు కార్యనిర్వాహక సంఘం సభ్యులు.

### దొంగసొత్తు స్వాధీనం

బందరు, డిసెంబరు 13 — కృష్ణా జిల్లాలో దొంగల ముఠాలను కృష్ణాజిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఆర్. ప్రభాకరరావు పర్యవేక్షణ కింద జిల్లాలోని పోలీసుడివిజనులు దొంగల ముఠాలను దొంగ సొమ్ములను పట్టుకుని స్వాధీనపరచుకున్నారు.

3,77,028 రూపాయల విలువగల దొంగ సొమ్ములో 2,76,298 రూపాయల విలువగల సొమ్మును పోలీసులు స్వాధీనపరచుకున్నారు.

ఈ సంవత్సర కాలంలో జరిగిన నేరాలను, పరిశోధనలను జిల్లాపోలీసు సూపరింటెండెంటు శ్రీ ఆర్. ప్రభాకరరావు సమీక్షిస్తూ 15 తీవ్రతర దోపిడీలు మూడు తీవ్రదొంగతనాలు రిపోర్టుకాగా వాటిలో ఎనిమిది తీవ్ర దోపిడీలు, మూడు తీవ్ర దొంగతనాలు అచూకీలు తీసి దర్యాప్తులు జరిపి న్యాయస్థానానికి పంపగా శిక్షలు పడినాయని శ్రీ ప్రభాకరరావు వివరించారు. వాటిలో నాలుగు ఇంకా న్యాయస్థానంలో విచారణలో వున్నాయని ఆయన తెలిపారు.

కడచిన సంవత్సరంతో పోల్చిచూస్తే ఈ సంవత్సరం రిపోర్టు అయిన దొంగతనాల సంఖ్య తగ్గినదని, 740 దొంగతనాలలో 515 దొంగతనాలలో సంబంధం వున్న వారికి న్యాయస్థానం శిక్షలు చెబుతూ తీర్పు చెప్పినదని, తతిమా 113 కేసులు విచారణలో వున్నాయని కూడా శ్రీ ప్రభాకరరావు పేర్కొన్నారు.

ఈ సంవత్సర కాలంలో ఇంతవరకు 35 హత్యా నేరాలు రిపోర్టు అయాయి. అంతకు ముందు సంవత్సరం జరిగిన హత్యలు 41. అందులో డబ్బుకోసం చేసిన హత్య ఒకటి. తక్కిన వాటిలో అరు హత్యలు గ్రామ కక్షలు. తతిమా స్త్రీలతో అక్రమ సంబంధాలు, కుటుంబ కలహాలు, ఆకస్మిక తగాదాలు. ఈ హత్యా నేరాల కేసులలో పది కేసులకు శిక్షలు పడినాయి, తొమ్మిది కేసులు విచారణలో వున్నాయి.

కొట్లాట కేసుల సంఖ్యలో పెరుగుదల కన్పించినది. గత సంవత్సరంలో 38 కొట్లాట కేసులు రిపోర్టు కాగా, ఈ సంవత్సరం 62 కొట్లాట కేసులు రిపోర్టు అయాయి. ఈ సంవత్సర కాలంలో బందిపోటు కేసు రిపోర్టు కాలేదు. రిపోర్టుఅయిన మూడు రాబరీ కేసులలోను రెండు కేసులకు శిక్షలు పడినాయి. ఒకటి విచారణలో వున్నది. ఒక కేసులో అవినీతి నిరోధక శాఖకు సంబంధించిన ఒక పోలీసు కానిస్టేబుల్ పట్ల నేరం ఆరోపించగా అతనిని శిక్షించారు.

### కన్నపు దొంగతనం

బందరు, డిసెంబరు 13 — స్థానిక బుందావనపుర మిఠాయి వర్తక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ శివిశెట్టి సత్యనారాయణ గృహంలో (రాజుపేట) దొంగలుపడి మూడు బంగారపు నెక్లెసులు, వెండి పళ్ళాలు, గ్లాసులు, రిస్టువాచీ దొచుకుపోయారు. పోయిన వస్తువుల విలువ మూడు వేలకుపైగా వుండగలదని భావిస్తున్నారు.

ఇనగుదురుపేట పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ వెంకటస్వామి నాయుడు దర్యాప్తు చేస్తున్నారు.

### కూచిపూడిలో నాటికలు, ఆటల పోటీలు

బందరు, డిసెంబరు 31 — కృష్ణా జిల్లా మొవ్వ పంచాయతీ సమితి స్థాయి యువజన సంఘం అధ్యర్యాన జిల్లా జన సంబంధశాఖ వారి సౌజన్యంతో వచ్చేనెల ఏడు, ఎనిమిది, తొమ్మిదవ తేదీలలో దివి తాలూకా స్థాయిలో నాటికలు, ఏకపాత్రాభినయాలు, లలితకళ; సంగీత, చిత్రలేఖనం, వక్తృత్వపు పోటీలు. జిల్లా స్థాయిలో వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తారు.

పాల్గొనదలచినవారు తమ దరఖాస్తులను "శ్రీ కోనేరు నరసింహారావు, దార్లపూడి వయా కూచిపూడి నెంబరు, కృష్ణా జిల్లా" చిరునామాకు ఈ నెల 24 వ తేదీలోపుగా అందచేయవలెనని ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టరు వెలువోలు పేరినీడు తెలియచేశారు.

## డెపాగ్ పద్ధతి సాగుబడి

### తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, డిసెంబరు 13 — రెండవ పంట కాలం ప్రస్తుత పరిస్థితులు ననుసరించి డెపాగ్ పద్ధతి సాగుబడికి ప్రచారంలోకి తేవాలని గత గురువారం నాడు జరిగిన తూర్పు గోదావరి జిల్లా అభివృద్ధి బోర్డు సమావేశంలో జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎస్. కృష్ణన్ విజ్ఞప్తి చేశారు.

మూడు ఎంటలపేసే ప్రయోగాత్మక కార్యక్రమాన్ని విస్తృతపరచవచ్చని కూడా ఆయన తెలియజేశారు. చాలవరకు ప్రాంతములో దావుల త్రవ్వకం పురోగతిగురించి భూగర్భశాస్త్రజ్ఞులు శ్రీ జె.ఎన్. నరసింహన్ వివరించారు.

ఈ 31 లక్షల 81 వేల ఖర్చుకాగల 124 గ్రామాల ఉత్పత్తి పథకాలు తయారు చేశారని జిల్లాపంచాయతీ అధికారితెలిపారు.

నీటి పారుదల, ఇసుక వారణ, పశుపోషణ, చేపల పెంపకం, గ్రామ విద్యుద్దీకరణ, సహకారం మున్నగు పథకాల పురోగతిని కూడా జిల్లా కలెక్టరు సమీక్షించారు. ఈ సమావేశంలో శ్రీ ఎస్. వి. పి. వి. కె. సత్యనారాయణరావు కూడా పాల్గొన్నారు.

## పిఠాపురం భూమి తనఖా బ్యాంకి

### ప్రతినిధివర్గ సంఘం ఏర్పాటుకు నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, డిసెంబరు 13 — పిఠాపురం సహకార ప్రాథమిక భూమితనఖా బ్యాంకి సర్వసభ్య సమావేశం ఈ నెల నాలుగవ తేదీన దొంతమూరులో జరిగింది. బ్యాంకి ప్రెసిడెంటు శ్రీ సాగిరాజు సత్యనారాయణరాజు సభకు అధ్యక్షత వహించారు. తొలుత శ్రీ మోచెర్ల దత్తాత్రేయులు, శ్రీ నిహెచ్. సీతారామచంద్రమూర్తి రాజు, శ్రీ బుర్రా రామస్వామి మృతిపై సానుభూతి తీర్మానాలు చేశారు.

సభ్యులు అధికమైనందువల్ల ఒక ప్రతినిధివర్గ సంఘాన్ని ఏర్పరచాలని నిర్ణయించారు. పరిపాలన పద్ధతి, ఆడిట్ రిపోర్టులను అంగీకరించారు.

అనావృష్టి మూలంగా వాయిదాలు తిరిగి చెల్లింపులో కొంత సౌకర్యం కలిగించడానికి ఈ బ్యాంకికి అనుమతి నివ్వవలసినదిగా ప్రభుత్వాన్ని కోరాలని నిర్ణయించారు. కేంద్ర భూమి తనఖా బ్యాంకి అధ్యక్షులు శ్రీ కాసు వెంకటరెడ్డి షష్టిపూర్తి ఉత్సవం ఈ నెల 23 వ తేదీన జరపాలని కూడా నిర్ణయించారు.

## తూర్పుగోదావరి జిల్లాలో చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహం

### స్టేట్ బ్యాంకిచే రు. 219 లక్షలు పరపతి సౌకర్యం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, డిసెంబరు 13 — ముదిపడ్డ తూర్పుగోదావరి జిల్లాలో చిన్నతరహా పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించాలని ప్రభుత్వం తలపెట్టిందని వాటికి కావలసిన పరపతి సౌకర్యాలు చేకూర్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎస్. కృష్ణన్ తెలియజేశారు.

గత అక్టోబరు నెలవరకు 349 చిన్న తరహా పరిశ్రమల కేంద్రాలకు స్టేట్ బ్యాంకి రెండు వందల లక్షం రూపాయలు పరపతిగా ఇచ్చింది.

ఈ బ్యాంకి అభివృద్ధి అధికారి వారం రోజులపాటు జిల్లాలో పర్యటించి మరొక 105 కేంద్రాలకు 19 లక్షలు వరకు పరపతి సౌకర్యాలు కలిపించారు. ఎన్నుదైన వంద దరఖాస్తులు వచ్చేవరకులో తిరిగి ఇటువంటి పరపతి సౌకర్యాలు కలిగించగలమని ఆ అధికారి తెలియజేశారు.

## తెనాలి వార్తలు

### రెడ్ క్రాస్ వారోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, డిసెంబరు 13 — స్థానిక రెడ్ క్రాస్ సొసైటివారి ఆధ్వర్యాన రెడ్ క్రాస్ వారోత్సవాలను వి.ఎస్.ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఇ. లక్ష్మీనాథరావు మొన్న ప్రారంభోత్సవం చేశారు.

సభకు శ్రీ బి. నరసింహారావు అధ్యక్షత వహించారు. ఉపాధ్యక్షులు డాక్టరు బలిజేపల్లి పుల్లయ్య స్వాగతం పలికారు. మునిసిపాలిటీ సెక్రటరి శ్రీ ఎం ఎ బ్రదర్ రెడ్ క్రాస్ జండాను ఆవిష్కరించారు. సంఘ కార్యదర్శి శ్రీ రెడ్డింత్తుల రామిరెడ్డి వందన సమర్పణం చేశారు.

### పట్టణ కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక

తెనాలి, డిసెంబరు 13—పట్టణ కాంగ్రెస్ కమిటి సర్వసభ్య సమావేశం మొన్న జరిగినది. శ్రీ మామిడి కోటేశ్వరరావును తిరిగి తమ సంఘం అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు. అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసరు అధ్యక్షత వహించి ఈ ఎన్నికను నిర్వహించారు.

### వస్త్ర విక్రేతల సంఘం

తెనాలి, డిసెంబరు 13—స్థానిక హోల్ సేల్ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి ఈ కిందివారు లాటరీ పద్ధతిన ఎన్నికయారు:

అధ్యక్షులు: శ్రీ మాజేటి సుబ్బారావు, ఉపాధ్యక్షులు: శ్రీ పర్వనాథుని నాగిశెట్టి, కార్యదర్శి: శ్రీ తురిశెట్టి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి: శ్రీ చుక్కగాల రామసుబ్రహ్మణ్యం, మరి రొమ్మండుగురు సభ్యులు.

### ఫ్యాన్సీగుడ్స్ మర్చంట్సు

తెనాలి, డిసెంబరు 13 — స్థానిక పేటనకి. ఫాన్సీగుడ్స్ మర్చంట్సు అసోసియేషన్ సమావేశం మొన్న శ్రీ చుండూరు వెంకట సత్యనారాయణ అధ్యక్షతన జరిగినది. ప్రస్తుత అమ్మకం పన్నును రద్దుగావించి ప్రతివస్తువుకు ఉత్పత్తిలోనే పన్ను విధించవలసిన అవశ్యకత వివిధవ్యాపారసమస్యల గురించి శ్రీటి. రామచార్యులు, శ్రీ సి.వి.ఎస్. ఆర్. ఆంజనేయులు, శ్రీ నాళం మాణిక్యరావు ప్రభృతులు ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ చంద్రమౌళిశాస్త్రి వందన సమర్పణం చేశారు.

### దేవస్థానం పునరుద్ధరణ కృషి

తెనాలి, డిసెంబరు 13 — ఇక్కడి రైలు స్టేషనుకు ఎదుటగా వున్న శ్రీ పట్టాభి రామస్వామి దేవస్థానం పునరుద్ధరణ నిమిత్తం 40 రోజులు జరప విశ్వయించిన కార్యక్రమానికి మొన్న తెనాలి తాలూకా కొత్తరెడ్డిపాలెం ఆనందాశ్రమ సాధువులు శ్రీ లక్ష్మీకాంతానంద యోగీశ్వరులు ప్రారంభోత్సవం జరిపారు.

### డాక్టరు కొడాలి వీరయ్య

తెనాలి, డిసెంబరు 12 — "మానసిక వ్యాధులకు చికిత్స"లో నాలుగు నెలలుగా ఇంగ్లండ్‌లో అనుభవం పొందివచ్చిన స్థానిక వైద్య ప్రముఖులు డాక్టరు కొడాలి వీరయ్య మొన్న ఇక్కడి బాలురు హయ్యర్ సెకండరీ స్కూలు ఇంటరాక్ట్ క్లబ్బు సభ్యులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఆ దేశంలో తమ అనుభవాలను వివరించారు.

క్లబ్బు ప్రెసిడెంటు శ్రీ ఎన్. శ్రీనివాసు సభకు అధ్యక్షత వహించారు. రోటరీ క్లబ్బు మాజీ ప్రెసిడెంటు శ్రీ కల్లూరి శ్రీకృష్ణమూర్తి డాక్టరు వీరయ్యను పరిచయం చేశారు.

డాక్టరు వీరయ్య తమ ప్రసంగంలో ఆ దేశంలోని విద్యా విధానం గురించి చెబుతూ, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ, విద్యార్థుల నిష్పత్తి తక్కువని, ప్రతి విద్యార్థిపట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారని, ఉన్నత పాఠశాలలో కూడా విద్య ఉచితమేనని తెలియచేశారు.

అంతకుముందు డాక్టరు బలిజేపల్లి పుల్లయ్య అధ్యక్షతన జరిగిన రోటరీ క్లబ్బు సమావేశంలో "మానసిక వ్యాధులకు చికిత్స" అనే విషయం గురించి డాక్టరు వీరయ్య ప్రసంగించారు.

లజపత్‌రాయ్ మెమోరియల్ క్లబ్బు వారు డాక్టరు వీరయ్య గౌరవార్థం అల్పాహార విందు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు డాక్టరు సాంబశివరావు అధ్యక్షత వహించారు.

## కల్తీ నేరాలకింద అమలాపురంలో శిక్షలు, జరిమానాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అమలాపురం, డిసెంబరు 13 — సప్పులనూనెలో ప్రిపాటీఏసిడ్, ప్రభుత్వం నిర్ణయించిన స్టాండర్డుకంటే 87% అధికంగా ఉన్నదనేకారణంగా ఒక వర్తకునికి స్థానిక జుడిషియల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు శ్రీ ఎం. కామేశ్వరరావు మొన్న వెయ్యి రూపాయలు జరిమానా, అరు నెలలు కారాగారవాసశిక్ష విధించారు. నేరస్తుడు జరిమానా చెల్లించకుంటె అయిదు నెలల కారాగారశిక్ష అధికమవుతుంది.

పెరుగులో 50 శాతం నీరు ఎక్కువగా వున్న నేరానికి ఇందులకి చెందిన ఒకనికి శ్రీ కామేశ్వరరావు రు 150 లు జరిమానా, ఒకరోజు జైలు శిక్షను విధించారు.

ఈ రెండు కేసులను అమలాపురం మునిసిపల్ ఫుడ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. సత్యనారాయణ నిర్వహించారు.

## రాష్ట్ర స్థాయిలో ఫొటో అకాడమీ

### ఏర్పాటుకు సహకరిస్తానని జనసంబంధ శాఖ మంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, డిసెంబర్ 13 — రాష్ట్ర స్థాయిలో ఫొటోగ్రాఫిక్ అకాడమీ ఏర్పాటుచేయడంలో తాను సహకరించగలనని జనసంబంధశాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ హామీ యిచ్చారు. ఆదివారం నాడు గుంటూరు కెమేరా క్లబ్బు ఏర్పాటుచేసిన తృతీయ అంతర్జాతీయ ఎక్సిబిషన్ ప్రారంభోత్సవం చేస్తూ, అలా అడమీ ఏర్పాటుకు సంబంధించిన వివరాలను తయారుచేయవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ఫొటోగ్రాఫర్స్ కన్వెన్షన్‌కు సూచించారు.

పశుశాఖ జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ ఫొటోగ్రాఫర్ల సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఎస్. భగవాన్‌దాస్ తమ ప్రసంగంలో మూడు అంతర్జాతీయ సెలూన్లు ఏర్పాటుచేసిన గుంటూరు కెమేరా క్లబ్బును అభినందించారు.

పోలీస్ సూపరింటెండెంటు, కెమేరా క్లబ్బు అధ్యక్షులు శ్రీ డి. హనుమంతనాయుడు అతిథులకు స్వాగతం చెప్పారు.

క్లబ్బు కార్యదర్శి శ్రీ పి. వి. రాజు నివేదికను సమర్పించగా, శ్రీ నాయర్ సాదరీకరణను మిమిక్రి చేశారు. శ్రీ ఇ. డి. సెబాస్టిన్ ఫొటో ప్రదర్శనను ఏర్పాటు చేశారు. శ్రీ పి. మృత్యుంజయరావు వందన సమర్పణ చేశారు.

## అమరావతిలో శ్రీ వీరభద్రరావుకు సన్మానం

అమరావతి, డిసెంబర్ 13—స్థానిక ఆర్. వి. వి. ఎస్. కాలేజి పాలకవర్గ సభ్యులు శ్రీ వాసిలాల వీరభద్రరావు ఇటీవల సోవియట్ యూనియన్ సందర్శించి వచ్చిన సందర్భంలో ఆయన గౌరవార్థం ఈ నెల ఆరవ తేదీన అభినందన సభ జరిగింది.

డాక్టర్ దిగువపాటి నాగేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ వీరభద్రరావు ప్రసంగిస్తూ విద్య, వ్యవసాయం, పరిశ్రమల పురోభివృద్ధికి రష్యా అధిక శ్రద్ధచూపుచున్నదని చెప్పారు. స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ ఎం.ఎస్.ఆర్. ఆంజనేయులు వందన సమర్పణ చేశారు.

కళాశాలకు ఉదారంగా విరాళమిస్తానని డాక్టర్ నాగేశ్వరరావు వాగ్దానం చేశారు.

## ప్రమాదభరితమైన గోదావరిమడుగురేవు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భద్రాచలం, డిసెంబరు 13 — భద్రాచల రామాలయ శిల్పి ఒకడు గోదావరి నది వద్ద మడుగు రేవులో మొన్న స్నానంచేస్తూ నీటిప్రవాహంలో కొట్టుకు పోయారని తెలుస్తున్నది. మహాలింగం అనే ఆ శిల్పి శరీరాన్ని కనుగొనడానికి చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు.

ఈ రేవువద్ద ఇటువంటి సంఘటనలు పెక్కు జరిగాయని, ఆ ప్రాంతంలో ప్రమాదాన్ని తెలియపరచే బోర్డులను ప్రభుత్వం నెలకొల్పాలని ప్రజలు కోరుతున్నారు.

చిడిజివద్ద తేలియాడుతున్న ఒక గుర్తుతెలియని శవాన్ని పోలీసులు పట్టుకొని పోస్టుమార్టం నిమిత్తం పంపించారు.

## ఆకాశవాణి

### ఆదివారం డిసెంబర్ 15

#### విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 పొలంపనులు 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత శిక్షణ, 7.30 అమరవాణి, 8.15 ఆంగ్లంలో వార్తలు, 8.30 బొమ్మరిల్లు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 రంగవల్లి, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, 3.00 నాటిక, సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్యప్రకటనలు, 6.30 గ్రామసీమలు., 7.00 తెలుగులో వార్తలు, 7.15 బుర్రకథ. 7.30 లలిత సంగీతం. 9-15 అక్రమజీవితం, 8.25 ఈమాసపుపాట, 8.30 మీదుకోరిన పాటలు. 9.00 ఆంగ్లంలో వార్తలు, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జన గణ మన ప్రసార సమాప్తి.

#### హైదరాబాద్—బి

మ॥ 2.10 ఉద్యూలో వార్తలు, 3.15 బచ్చోంకేలిడి, సా॥ 9.00 చిత్రపథ్‌నే, 9.15 ఉర్దూలో వార్తలు, 9.30 ఉర్దూలో కార్యక్రమం. 10.30 జనగణమన ప్రసార సమాప్తి

#### మద్రాసు—ఎ

406.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళగానం, 6.30 నేటి కార్యక్రమ వివరణ, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.50 వాద్య సంగీతం, 7.30 చిత్రగానం, 8.00 పెల్లిళ్ళు. 10.30 హిందూస్థానీ సంగీతం, 10.55 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.00 వి. పార్థసారథి, 12.30 సూర్యకాంతి, 1.30 చిత్రగానం, 1.40 వాద్యగోష్ఠి, 3.00 మీదు కోరిన పాటలు, 3.30 నాటిక, సా॥ 5.30 చిత్రగానం 6.15 కార్యక్రమ వివరణ, 6.30 వాద్యసంగీతం 6.45 చిత్రగానం, 7.30 వ్యవసాయాదులకు, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ప్రసంగం 11.00 జనగణమన ప్రసారసమాప్తి.

#### మద్రాసు—బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6.57 వందేమాతరం, మంగళధ్వని 7.00 తెలుగులో వార్తలు, 7.30 మద్రాసు ఎ వలె, 8.15 ఆంగ్లంలో వార్తలు, 8.30 ఆటవిడుపు, 9.15 మద్రాస్ ఎ వలె, 9.30 కళారంగం, మ॥ 1.30 ఆంగ్లంలో వార్తలు 1.50 తెలుగులో వార్తలు, 2.00 శ్రీ మో కి లా షిణి — నాటిక, సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 మద్రాసు ఎ వలె, 7.00 తెలుగులో వార్తలు, 7.30 గీతమాలిక, 8.00 మద్రాసు ఎ వలె 8.45 హిందీలో వార్తలు, 9.00 ఆంగ్లములో వార్తలు, 9.15 ఢిల్లీనుంచి రిలే. 10.30 జనగణమన ప్రసార సమాప్తి.

## కరీంనగరం జిల్లాలో మూడు పంటల పథకం

### అభివృద్ధి మండలి సమావేశంలో నిర్ణయం

కరీంనగరం, డిసెంబరు 13— కరీంనగరం జిల్లాలో 15 వేల ఎకరాలలో సంవత్సరానికి మూడు పంటలు పండించడానికి జిల్లా అభివృద్ధి మండలి సమావేశంలో నిర్ణయం జరిగింది.

సమావేశానికి కలెక్టర్ శ్రీ మూలకొండయ్య అధ్యక్షత వహించారు.

జిల్లాలో ఇప్పటికి 15 వేల ఎకరాలలో అల్పకాలిక రకం ధాన్యం సాగవుతున్నది. ఈ పంట డిసెంబర్‌లో కోతకు వస్తుంది. తిరిగి నాట్లు వేయవలసి వస్తుంది - అంటే ఏప్రిల్ చివరకు

# క్రీడాభిరామం

## ఇంటర్ యూనివర్శిటీ పురుషుల టెన్నిస్

### దక్షిణ మండలం పోటీలో పూనాపై మద్రాసు ఆధిక్యం

తిరుపతి, డిసెంబరు 13— ఇక్కడ జరుగుతున్న అంతర్-విశ్వవిద్యాలయం దక్షిణమండలం పురుషుల టెన్నిస్ ఛాంపియన్ పోటీలలో ఫైనల్స్‌లో విన్న పూనాపై మద్రాసు జట్టు ఒక ఆట ఆధిక్యంలో వుంది.

సింగిల్స్‌లో మద్రాసు రెండు ఆటలు— పూనా ఒకటి.

ఇంతకు పూర్వం మద్రాసు ఛాంపియనులు రెండు సింగిల్స్‌లోను మద్రాసు గెల్చింది కాని డబుల్స్‌లో ఓడిపోయింది. మూడు సెట్లలో మద్రాసు జట్టులో నిరాయప్పన్ పూనా ఆటగాడైన మీనన్‌ను జయించి ఆధిక్యం సంపాదించాడు

రాయప్పన్ మొదటి సెట్టు జయించాడు. అందులో మీనన్‌కు ఒకే విజయం లభించింది.

## అఖిలభారత ఇంటర్ యూనివర్శిటీ మహిళల టెన్నిస్ ఛాంపియన్‌షిప్

### పంజాబ్ కైవసం

విశాఖపట్టణం, డిసెంబరు 13— అఖిలభారత అంతర్ విశ్వవిద్యాలయం మహిళల టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలో పంజాబ్ జట్టు గెల్చింది.

పంజాబ్‌కు చెందిన కిరన్ పెష్వారియా ప్రతిభవలన ఈ విజయం లభించింది.

తొలుత రీటా పెష్వారియాను కుమారి ఉదయ కుమార్ జయించి చెరి రెండు సెట్లు చేయడంతో ఆట మంచి రసవత్తర దశలో పడింది.

ఫైనల్ రివర్స్ సింగిల్స్‌లో కిరన్ బెంగుళూరుకు చెందిన కుమారి చంద్రికను బాగా ఎదుర్కొన్నది.

విజేతలకు రిటైర్ అడ్మిరల్ కె. ఆర్. నాయర్ సతీమణి బహుమతులు పంచి పెట్టారు.

## మార్కాపురం డివిజన్ ఆటల పోటీలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మార్కాపురం, డిసెంబరు 13— "విజనల్ స్పోర్ట్స్, గేమ్సు కమిటీవారి యాజమాన్యాన మూడు రోజులపాటు ఆటల పోటీలు ఇక్కడి పరిషత్తు మహోన్నత పాఠశాల ఆవరణంలో జరిగాయి. డాక్టరు బి. గోవిందరాజులు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. డివిజనల్ స్పోర్ట్సు, గేమ్సు కమిటీ అధ్యక్షులు, డిప్యూటీ కలెక్టరు శ్రీ పి. రామస్వామిరెడ్డి ఆటల పోటీల నిర్వహణను తెలిపారు. శ్రీయుతులు డాక్టరు ఎస్. వెంకటేశ్వర్లు, తడికమళ్ళ ఉన్నికృష్ణులు, ఓ.వి.రమణయ్య ప్రసంగించారు.

స్థానిక ముని ఫ్ మేజిస్ట్రేటు శ్రీ ఎస్. మహమ్మద్ ఖాసిం గెల్చుకొందినవారికి బహుమతులు, యోగ్యతాపత్రాలనుపంచారు.

పోటీలలో మార్కాపురం, గిద్దలూరు తాలూకాలలోని అధికారులు, అనధికారులు సమితి ఉద్యోగులు, ఉన్నత పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ వెయిట్ లిఫ్టింగ్ టీము

విజయవాడ, డిసెంబరు 13— వచ్చే ఫిబ్రవరి అయిదు నుంచి ఎనిమిదవ తేదీ వరకు బొంబాయిలో జరిగే జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులుగా ఈ కింది టీమును ఎంపికయ్యారు;

బాంటమ్: శ్రీ కె. వెంకటరాజు, లైట్: శ్రీ కె. ఆర్. ఆర్. మోహన్ రావు. మిడిల్: శ్రీ ఆర్. సూర్యనారాయణ. (కెప్టెన్) హెవీ: శ్రీ వి. ఎస్. ఆర్. కెనమ్, శ్రీ డి. రామారావు, మేనేజరు: శ్రీ కె. ఆర్. చౌదరి, కోచ్: శ్రీ సి. హెచ్. శేషగిరిరావు.

## జౌళిమిల్లుల వేతనసంఘం నివేదిక

న్యూఢిల్లీ, డిసెంబరు 13— జౌళిమిల్లుల వేతన సంఘం నివేదిక ఈ నెలాఖరుకు సమర్పితమవుతుందని కేంద్ర కార్మిక మంత్రి శ్రీజయకుమార్ హాథీ విన్న శ్రీజార్జి ఫెర్నాండెజ్ వేసిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

## రాజనాలు పండిన చోట...

సూతక్కి, డిసెంబరు 13— గుంటూరుజిల్లా ఆంధ్ర రత్న పైపింగ్ పథకం ఆయకట్టులో పండిన వంటను చూచి రైతులు దిగ్భ్రాంతి చెందారు.

ఇక్కడ సాధారణంగా ఏటా ఎకరాకు 25, 30 బస్తాలవరకు వండేవి. ఈయేడు ఎకరాకు నాలుగయిదు బస్తాలు ఎండిడం కనా కష్టమయింది.

ముఖ్యంగా సూతక్కి, చిర్రావూరు, రామచంద్రపురం ప్రాంతాలలో ఎకరాకు సగటున ఆరవయి మానికలు గింజలు రాలాయి...

పైరు ఏపుగా నే పెరిగింది. అయితే, ఎంత అంటా తప్పుగా, తాలుగా కొటుకుపోయింది. పోయిన పొలం పోగా మిగిలినది మానుగాయి.

రైతులు, కౌలుదార్లు తమ దుస్థితికి ఇలా దురదృష్టాన్ని సమయంలోనే అభివర్ణిస్తున్నారు ఎన్ని విధిస్తారని తెలిసి మరీ కృంగిపోతున్నారు.

## తూర్పు గోదావరిజిల్లా ఆటల పోటీలు

### జనవరి 19 నుంచి 26 వ తేదీవరకు

కాకినాడ, డిసెంబరు 13— వచ్చే సంవత్సరం జనవరి నెల 19 వ తేదీనుంచి 26వ తేదీవరకు తూర్పు గోదావరిజిల్లా ఆటల పోటీలు జరుగుతాయని జిల్లా క్రీడల సంఘం కార్యదర్శి, పోలీసు సూపరింటెండెంటు శ్రీ కె. ఎ. నారాయణస్వామి తెలియజేస్తున్నారు.

ఎంట్రీలను, ప్రవేశ రుసుముతోపాటు జనవరి తొమ్మిదవ తేదీలోగా క్రీడాసంఘం కార్యదర్శి, కాకినాడ-3 తూర్పు గోదావరి జిల్లాకు పంపాలి, క్రికెట్, టెన్నిస్ ఆటలలో పాల్గొనేవారు తమ ఎంట్రీలను ఈ నెలాఖరులోగా కార్యదర్శికి పంపాలి.

ప్రవేశ రుసుము:

## వినోద, వ్యాయామ విద్యా మండలి

### నూతనంగా ఏర్పాటు

హైదరాబాద్, డిసెంబర్ 13— మొన్నటి నుంచి రాష్ట్ర వ్యాయామ విద్యా, వినోద మండలి ఏర్పడింది.

ప్రభుత్వ ఉత్తర్వుతో ఈ మండలి ఉనికిలోకి వచ్చింది.

ఈ మండలికి విద్యామంత్రి అధ్యక్షులుగాను, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్పెక్టర్ లెఫ్టినెంట్ వి. ఎస్. నారాయణ కార్యదర్శిగాను వుంటారు.

రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలు, విద్యాశాఖ కార్యదర్శి, డైరెక్టరు, రాష్ట్రంలోని రెండు వ్యాయామ విద్యా కళాశాల ప్రధాన అధ్యాపకులు, కాకినాడ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్పెక్టర్, ఇద్దరు ప్రముఖ క్రీడాకారులు, ముగ్గురు అనధికారులు (ఇందులో ఒకరు జిల్లాపరిషత్ చైర్మన్ వుంటారు) ఈ మండలిలో సభ్యులుగా వుంటారు.

# విద్యార్థులచే సెక్యులర్ విధానాల అవగాహన

## విశాఖపట్నంలో డాక్టర్ వి. ఎస్. కృష్ణ కాలేజీని ప్రారంభిస్తూ గవర్నర్ ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విశాఖపట్టణం, డిసెంబరు 13—

ఇప్పుడు దేశంలో అమలులో వున్న ప్రజాస్వామ్యం, సెక్యులర్ విధానాలు, ప్రజాస్వామ్య సామ్యవాదాలను విద్యార్థులు అవగతం చేసుకొనాలని గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్ నిన్న సాయంత్రం ఇక్కడ డాక్టర్ వి. యస్ కృష్ణ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కాలేజీని లాంఛనప్రాయంగా ప్రారంభించిన సందర్భంలో అన్నారు.

కళాశాలకు యూనివర్శిటీ పూర్వ ఉపాధ్యక్షులు స్వర్గీయ డాక్టర్ వి. యస్. కృష్ణ పేరు పెట్టారు.

సభకు ఆంధ్ర యూనివర్శిటీ ఉపాధ్యక్షులు శ్రీ ఎల్. బుల్లయ్య అధ్యక్షత వహించారు.

గవర్నర్ శ్రీ దేశాయ్ తమ ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ, విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య సంప్రదాయసిద్ధమైన గురుశిష్య సంబంధాలు ఏర్పడాలని, అలా అయితేనే ఇప్పటి 17 ఏళ్ళ వయస్కులకు అత్యంత కీలకమైన నాలుగైదేండ్ల భావి కాలంలో అధ్యయనతత్పరులు కాగలరని అన్నారు.

ప్రయోజనకారులైన పౌరులుగా విద్యార్థులు తయారయ్యేందుకు విద్య ఆచరణాత్మకం కావాలని శ్రీ దేశాయ్ సూచించారు.

డాక్టర్ వి. యస్. కృష్ణ ప్రభుత్వ కళాశాలకు కావలసిన సహాయాన్ని ప్రభుత్వం అందీయగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరచారు

ఈ సభ యూనివర్శిటీ ఆవరణలోవున్న శ్రీ వేంకటేశ్వర ప్రార్థనామందిరంలో జరిగింది.

సభికులను విశాఖ విద్యాపరిషత్ అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ అయిన శ్రీ శివరామ్ ఆహ్వానించారు.

పరిషత్ కార్యదర్శి శ్రీ వరహాలుచెట్టి నివేదిక సమర్పించారు.

డిగ్రీకోర్సు, రెండు సంవత్సరాల ఇంటర్‌మీడియెట్ కోర్సు ప్రారంభంతో కళాశాల సర్వసమృద్ధం కాగలదన్న నమ్మకాన్ని ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. గోపాలరావు వ్యక్తంచేశారు.

ఈ కళాశాలకు కావలసిన విరాళాలను విశాఖ విద్యాపరిషత్తు సేకరించింది. దీనికి కలెక్టర్ నాయకత్వం వహించారు.

శ్రీమతి వి. ఎస్. కృష్ణ, శ్రీ వి. వి. ఎస్. ప్రసాద్, శ్రీ అట్లూరి వెంకటేశ్వరరావు ప్రముఖ దాతలు.

ఈ కళాశాల సెప్టెంబరు రెండునుంచి ప్రారంభమైంది. ఇప్పుడు 87 మంది విద్యార్థులను చేర్చుకొన్నారు.

ప్రస్తుతం కళాశాల యూనివర్శిటీ ఆవరణలోనే వుంది.

ఇక్కడకు ఏడు మైళ్ళ దూరంలోవున్న ముదాసర లోయలో కళాశాల భవనాలు నిర్మితమైన తరువాత అందులోకి మార్చడం జరుగుతుంది. ఈ భవనాలు 12 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్నారు.

శ్రీ వి. రామారావు వందన సమర్పణ చేశారు.

### ఆంధ్రా యూనివర్సిటీ ఉపాధ్యక్షుని విజ్ఞప్తి

ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని ఆదర్శవంతమైనసంస్థగా అభివృద్ధిచేయడానికి అందరూ సహాయం చేయాలని ఉపాధ్యక్షులు శ్రీ ఎల్. బుల్లయ్య తన గౌరవార్థం ఇక్కడ జరిగిన ఒక సభలో విజ్ఞప్తి చేశారు.

సభకు సిండికేట్ సభ్యులు శ్రీ భట్టం శ్రీరామమూర్తి అధ్యక్షత వహించారు.

యూనివర్శిటీ సర్వతోముఖంగా అభివృద్ధి చెందడానికి శ్రీ బుల్లయ్య విద్యార్థులు, అధ్యాపకులు, ప్రజల సంఘటిత సహకారాన్ని పొందగలరని శ్రీ శ్రీరామమూర్తి అన్నారు.

ఆయన ఈ విషయంలో తమ పూర్తి సహకారం వుంటుందని హామీ ఇచ్చారు.

శ్రీ బుల్లయ్య ఉపాధ్యక్షులు కావడంతో యూనివర్శిటీ చరిత్రలో నూతన అధ్యాయం ప్రారంభంకాగలదన్న నమ్మకం వున్నదని శ్రీ శ్రీరామమూర్తి అన్నారు.

శ్రీయుతులు గుడివాడ వెంకటరమణ, ఎమ్. వెంకటేశ్వర్లు, కె. బలరామ్ తదితరులు ప్రసంగించారు

తనకు జరిగిన సన్మానానికి సముచిత రీతిలో కృతజ్ఞత చెబుతూ, యూనివర్శిటీ అభివృద్ధికి ఎల్లవుడు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

## మద్రాసులో ఎరువుల కర్మాగారం

### 1970 ద్వితీయార్థానికి నిర్మాణం పూర్తికాగలదట

మద్రాసు, డిసెంబరు 13— 1970 ద్వితీయార్థానికి ప్రభుత్వ రంగంలో మద్రాసు ఫెర్టిలైజర్స్ సంస్థ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి అవుతుందని ఒక అమెరికన్ సంస్థతో జరుపుతున్న చర్చలవలన తెలుస్తున్నది.

ఈ కర్మాగారాన్ని నిర్మించడానికి అమెరికాకు చెందిన కెమికల్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ కంట్రాక్టరుగా ముందుకు వస్తున్నది.

ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభమైతే దేశంలో పెద్ద కర్మాగారం అవుతుంది. సంవత్సరానికి 35 కోట్ల విదేశ మారక ద్రవ్యం పొదుపు అవుతుంది.

## టి. టి. సి. సెప్టెంబర్ ఫలితాలు

హైదరాబాద్, డిసెంబర్ 13 — 1968 సెప్టెంబర్‌లో జరిగిన టెక్నికల్ టీచర్స్ సర్టిఫికేట్ (టి. టి. సి.) పరీక్షలో దిగువ రిజిస్టర్ నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనట్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ ప్రకటిస్తున్నారు :—

### సర్టిఫికెట్ కోర్సు

1 3 5 6 7 8 9 11 15 16 18 19 20
21 22 23 24 25 26 27 28 32 34 35
36 37 38 40 41 42 43 44 45 47 48
49 50 51 52 53 57 58 59 61 63 65
67 68 69 70 71 72 73 74 75 76 78
79 81 82 84 86 87 88 89 90 91 93
94 95 96 98 100 03 04 05 07
08 10 11 12 13 14 21 22 23
4 25 26 28 30 31 33 34 35 40
41 42 44 45 47 51 53
54 55 57 59 62 63 64 67 70 71 72
74 77 79 80 85 86 87 94 97 99 201
03 05 06 09 16 20 21 24 25 27 33
35 39 44 45 46 47 50 52 54 56 57
59 61 62 63 64 68 72 74 76 77 78
79 80 84 85 86 87 91 95 301 02 10
17 18 21 27 28 30 35 40 42 44 48
51 52 54 55 56 57 60 62 63 64 65
66 68 69 70 71 72 76 77 78 79 80
81 82 83 84 85 86 87 88 90 91 92
93 94 95 96 97 98 99 4 0 01
02 03 04 05 06 07 08
09 11 12 13 14 15 16 17 18 19 20
21 22 24 25 27 28 9 30 32 33 39
40 42 44 45 46 47 48 49 50 52 53
55 57 58 59 60 61 62 63 64 65 67
68 69 70 71 72 73 74 75 76 76.ఎ
77 78 80 81 82 83 86 87 88 89 9
92 93 94 95 96 97 99 501 02 03 04
07 10 11 12 14 15 16 17 19 20 21 22
23 25 26 27 31 35 38నుంచి 63 65నుంచి
74 81 83 84 85 87 90 92 93 94.ఎ 95
96 97 98 600 నుంచి 22 26 28 29 30
32 33 34 36 నుంచి 46 48 నుంచి 53
56 58 60 62 నుంచి 67 69 75 78 79
82 85.

ఈ దిగువ నెంబరు గల అభ్యర్థి ఫలితాన్ని నిలిపివేశారు: 56.


కల్పలత

స్థాపితం: 14-12-1966

సూపర్ బజార్

హైదరాబాద్ — సికింద్రాబాద్

జంటనగరాల పౌరులకు రెండవ సేవా సంవత్సరం పని పూర్తి సందర్భంలో సూపర్ బజార్ అభినందనలు తెలుపుతూ వారికి ఇతోధిక సంతృప్తి నివ్వడానికి తనకు తాను మరింతగా అంకితం చేసుకుంటున్నది.

"క్రిస్మస్, న్యూ ఇయర్‌కు ప్రత్యేక అమ్మకాలు"

వస్త్రాలు, సేమియా, ఎండు ఖర్జూరా, రవ్వ మొదలైన మేలిరకం వస్తు సామగ్రి—

సరసమైన ధరలకు లభించును.



సల్ఫరు డస్టు (గంధకం పొడి)
(Agricultural Dusting Powder)
I. A. & I. C. వారి

4. నక్షత్రం బ్రాండు

5. నక్షత్రం బ్రాండు

వ్యవసాయదారులకు పనికివచ్చును.

సోల్ ఏజంట్లు:

ఆలపాటి రామమూర్తి అండ్ కంపెనీ,

హెడ్డాఫీసు: హోల్డువేర్ మార్కెటు, విజయవాడ—1.
బ్రాంచి బజారు గుంటూరు—3.
పత్తివారి వీధి, ఒంగోలు—పంతపేట, నెల్లూరు.
బోడా నారాయణమూర్తి అండ్ సన్స్, సూనె మార్కెట్టు, రాజమండ్రి.
డీలర్లు కావలెను.
పై అన్ని చోట్ల సరుకు దొరుకును.



తలనొప్పా?

మటుమాయమగుటకు

ఒకే ఒక

సారిడన్ 'రోష్' చాలును...

మీరు నవోత్సాహముతో వుంటారు!

పంటినొప్పి, ఒంటినొప్పి మరియు జలుబు నొప్పికి కూడ సారిడన్ ఉత్తమమైనది. సారిడన్ నొప్పిని పోగొట్టుటయే గాక, హాయి నవోత్సాహములను కూడ కలిగించును! పిల్లలకు ½ నుంచి ¼ బిళ్ళ వరకు మాత్రమే చాలును.

'రోష్' తయారు

ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్ లిమిటెడ్

MT-7863



అధికాహారోత్పత్తి చేయగోరేవారు

ఉత్తమమైన



డీజల్ ఇంజనులను కోరుకుంటారు.

TAGAVI ఆమోదం పొంద బడినది

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

అసోసియేటెడ్ ట్రేడ్స్,
(డక్కన్)
'తెయిజి మాన్షన్'
8570/2 రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్-3
పోస్టు బాక్సు నెం: 1620.

H P. 150 RPM



ఓహో అది నాకు గుర్తు చేస్తున్నది...

నేను కూడా ఇట్లు కట్టాలి!

శంకర్ బ్రాండ్ సిమెంటు

నమ్మికకు, ఉత్తమమైన నాణ్యతకు పరీక్షించబడి సర్టిఫై చెయ్యబడినది

వర్మిట్ లేకుండ సులభంగా లభిస్తున్నది

ఇండియా సిమెంట్స్ లిమిటెడ్,
మద్రాసు-2.
స్టాకిస్టులు: శంకర్‌నగర్ & శంకరి.

PDSIC1003TEL


Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor : Narla Venkateswara Rao.

హైవే డ్రైవర్ ఎక్కువ బరువును తోలగలడు

డన్‌లప్ హైవే టైరులను వాడితే ప్రతి ట్రిప్పుకు మీరు ఎక్కువ లాభం సంపాదించవచ్చు. ఈ టైరులకు అదనపు హెవీ డ్యూటీ కేసింగ్ వున్నందున అవి ఎక్కువ బరువును మోయగలవు కనుక ఎక్కువ లాభాలు తీయవచ్చు. డన్‌లప్ టైర్ విశిష్టమైన ప్రత్యేక పద్ధతిలో తయారుచేయబడినందున ఎంత దూరం ప్రయాణంచేసినా అవి వేడెక్కవు. అందుచేత మధ్యలో ఆగి కాలాన్ని వ్యర్థపరచవలసిన అవసరం వుండదు. అదనపు హెవీ డ్యూటి కేసింగ్ ఎక్కువసార్లు రీట్రెడ్‌లు చేయడానికి అనుకూలమైనది కూడా.

డన్‌లప్ హైవే



ఇప్పుడు అదనపు హెవీ డ్యూటి కేసింగ్‌తో

గట్టిదేగాక, నడిచినంతసేపు వేడెక్కకుండా వుండేది

DGC-43 TEL